సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం | 19 జనవరి 2024 | పేజీలు 14

# అనంతలో పోలీసుల విస్తృత తనిఖీలు..

- అంతర్రాష్ట్ర, అంతర్జిల్లా సరిహద్దుల్లో 20 చెక్ పోస్టుల నిర్వహణ...
- పక్షం రోజుల్లోనే సుమారు రూ. 2 కోట్ల నగదు, తదితరాలు సీజ్
- నగదు, లిక్కర్, గంజాయి, తదితర అక్రమ తరలింపులకు చెక్
- జిల్లా ఎస్పీ ప్రత్యేక పర్యవేక్షణ... సరిహద్దుల్లో ముమ్మరమైన నిఘా



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల దృష్ట్యా అనంతపురం జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇప్పటి నుండే అక్రమాలకు చెక్ పెడుతున్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రత్యేక పర్యవేక్షణలో కర్నాటక సరిహద్దు ప్రాంతాలతో పాటు జిల్లా అంతటా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సరిహద్దు చెక్ పోస్టుల గుండా అక్రమంగా నగదు, లిక్కర్ లు అక్రమ రవాణా జరుగకుండా పటిష్ట నిఘా వేశారు. గడచిన పక్షం రోజులను పరిశీలిస్తే .... ఇప్పటి వరకు సుమారు రూ. 2 కోట్ల నగదు పట్టుకున్నారు. ఈరోజు విడపనకల్లు చెక్ పోస్టు వద్ద రూ. 1.75 కోట్ల నగదు మరియు 12 రోజుల కిందట డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం చెక్ పోస్టు వద్ద రూ. 17.95 లక్షల నగదు ఆయా స్థానిక పోలీసులు మరియు సెబ్ విభాగం సిబ్బంది పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ

మిగతా 2లో

# ధర్మవరం చేనేత కళాకారుడి మరో అద్భుత సృష్టి..

- అయోధ్య సీతమ్మకు పట్టు వస్త్రం..
- అంచుకు రెండు వైపులా రామాయణంలోని 400 ఘట్టాలు..
- జైశ్రీరామ్ అంటూ 13భాషల్లో డిజైన్ - 22న అయోధ్య సీతమ్మకు సమర్పణ..
- సీతారాముల పట్ల భక్తి భావమే పట్టు వస్త్రం తయారు చేసేలా చేసింది..
- డిజైనర్ నాగరాజు..





**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం అంటేనే చేనేత పరిశ్రమకు పెట్టని కోట. అద్భుత కళా సృష్టికి పెట్టింది పేరు. తమ కళా నైపుణ్యం ద్వారా పట్టు వస్త్రంపైడిజైనింగ్ లో ఎన్నెన్నో అద్భుతాలు సృష్టిస్తూ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ధర్మవరం పట్టుచీరకు భౌగోళిక గుర్తింపు తీసుకువచ్చారు. అగ్గిపెట్టెలు బుదిగేలా తయారు చేసిన ఇక్కడ నేతన్నలు డిజైనింగ్ లో కూడా తమ సృజనాత్మకతను జోడించి గంధం మయూర పద్మా రవీందర్ వంటి ఎన్నో అద్భుతమైన పట్టు చీరలు తయారు చేయడం ఇక్కడ డిజైనర్లకు పెట్టింది పేరు. ఇప్పటికే తమిళనాడు కర్ణాటక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని వివిధ దేవాలయాలలో జరిగే ఉత్సవాలకు ధర్మవరం చేనేత డిజైనర్లు తయారు చేసిన అద్భుతమైన వస్త్రాలని సమర్పిస్తుంటారు. తాజాగా ధర్మవరం డిజైనర్ నాగరాజు తన అద్భుతమైన డిజైన్తో తయారుచేసిన పట్టు వస్త్రం దేశవ్యాప్తంగా ప్రత్యేకతను సంతరించుకోనుంది. సీతారాముల పట్ల భక్తి భావం కలిగిన నాగరాజు రామాయణం లోని 400 ఘట్టాలను 13 భాషలను జోడించి 180 అడుగుల పొడవు 40 ఇంచుల వెడల్పుతో అద్భుత డిజైనింగ్ తో తయారుచేసిన పట్టు వస్త్రాన్ని ఈనెల 22న అయోధ్యలో రామ మందిరం లోని సీతారామ ప్రతిష్ట మహోత్సవానికి తమ వంతు కానుకగా అందజేయడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

**అంచుకు ఇరువైపులా రామాయణం లోని400 ఘట్టాలు..**

పట్టు వస్త్రం అంచుల ఇరువైపులా రామాయణం లోని బాలకాండ, సుందరకాండ, స్వయంవరం, అరణ్యకాండ, లంకా దహనం, తదితర ఘట్టాలతోపాటు శ్రీరామచంద్రులు జన్మించిన తర్వాత తండ్రి దశరథ మహారాజు పుత్రిక మేష్టా యాగం చేసిన తరువాత భరత శత్రుఘ్నులు పుట్టిన అనంతరం వారు అద్భుతమైన విలువిద్యలు నేర్చుకున్న అనంతరం ధర్మం గురించి వివరించడం రాముని గొప్పదనాన్ని ఆయన చూపిన మార్గాన్ని స్వయంవరం తర్వాత సీతా రాముల వివాహం అనంతరం అరణ్యవాసం సూర్పనఖను వధించడం తర్వాత సీతను అపహరించడం హనుమంతుని ద్వారా రావణుని సంహరించడం వంటి అన్ని ఈ పట్టు వస్త్రంలో పొందపరిచారు.

**జైశ్రీరామ్ అనే పదాన్ని 13 భాషల్లో డిజైన్...**

పట్టు వస్త్రం అంచుల ఇరువైపులా రామాయణంలోని ఘట్టాలు ఏర్పాటు చేయను గా పట్టుచీరపై 13 రకాల భాషలతో జైశ్రీరామ్ పేరును పొందపరిచారు. ఈ పట్టు వస్త్రం 180 అడుగులు పొడవు 48 ఇంచులు వెడల్పుతో తయారు చేశారు.

**పట్టు వస్త్రంలో ఏఏ దారాలు వాడారంటే...**

సీతారాముల కు సమర్పించే పట్టు వస్త్రంలో పూర్తిగా మల్బరీ దారాన్ని ఉపయోగించినట్లు డిజైనర్ తెలిపారు. ఇందులో కాటన్ లెనిన్ సికో గద్వాల్ సిలికాన్ కొర్నియా బనానా వంటి అన్ని రకాల పట్టు పోగులు పొందుపరిచినట్లు డిజైనర్

వివరాలు 5లో

# ప్రకాష్ రెడ్డి.. ముందు నీ టికెట్ సంగతి చూసుకో!!

- టిడిపిలో టికెట్ ఎవరికి ఇవ్వాలో చంద్రబాబుకు బాగా తెలుసు
- ఈ శ్రద్ధ ఏదో ప్రజలకు మంచి చేయడంలో చూపించు
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

**రాప్తాడు,మేజర్ న్యూస్ :** రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తన టికెట్ విషయంలో ఉన్న భయంతో తెలుగుదేశం పార్టీలో టికెట్ల మీద కామెంట్ చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని కక్కలపల్లి పంచాయతీలో ఉన్న నందమూరి నగర్ లో బాబుష్యూరిటీ - భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి

మిగతా 2లో





# చిరస్మరణీయులు డా.బి.ఆర్.అంబేద్కర్ : కలెక్టర్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, నగర పాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, ఏడిసీసీ చైర్మన్ లిఖిత, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ భవన్ లో డా.బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన చిన్నారులకు మెమెంటోలను జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, తదితరులు అందించారు. అంతకుముందు సామాజిక సమతా సంకల్పంలో భాగంగా నగరంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం సలీమ్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షుడు కాగజ్ ఘర్ రిజ్వాన్, ఏడిసీసీ చైర్మన్ లిఖిత, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా నగరంలోని

మిగతా 2లో

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవినేని పురుషోత్తం, పార్టీ మండల కన్వీనర్ విజయభాస్కర్, న్యాయవాది శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలను తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ కార్యాలయం నుంచి పాత స్టేట్ బ్యాంక్ మీదుగా గడియార స్తంభం వరకు దివంగత ఎన్టీఆర్ చిత్రపటంతో భారీ ప్రదర్శన చేపట్టారు. అక్కడ భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుని వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను కొనియాడారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ ఆయన తన ముద్ర వేసుకున్నారని చెప్పారు. నిరుపేదలకు కూడు, గుడ్డ , నీడ కల్పించాలన్న లక్ష్యంతో రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర, ధోవతి, ప్రభుత్వ గృహ నిర్మాణాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వారి సహాయకులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, ప్యారం కేశవానంద, నెట్టెం రాంబాబు, కండక్టర్ తిమ్మప్ప, మాజీ సర్పంచ్ వెంకటేశులు, మోపిడి కేశన్న, పాతపేట గోవిందు, మాజీ ఎంపీటీసీ లు సుంకన్న, బెస్త నాగన్న, ఈడిగ జగదీష్, ఇంద్రావతి సుధాకర్, పెద్ద ముష్టూర్ రామకృష్ణ, మోపిడి రాజగోపాల్, శంకర సుదర్శన్, వార్డు సభ్యులు రామాంజనేయులు, ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, కుమారస్వామి, మణీ చౌదరి, కలందర్, ఈడిగ విశ్వనాథ్, ఆమిద్యాల ఆనంద్, బి. గోపాల్, మాజీ ఎంపీపీ కెజె కుల్లాయప్ప, నాయకులు చందా రాము తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు పేరు, ప్రతిష్టలు తెచ్చి పెడతాయి - ఎమ్మెల్యే పెద్దారెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** క్రీడలు ఎంతో మంచి పేర్లు తెచ్చి పెడతాయని వాటిని ఆడటం వల్ల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. గత వారం రోజుల క్రితం స్థానిక గ్రౌండ్లో యాడికి మండలానికి చెందిన క్రీడా స్ఫూర్తిదాయి రామ కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి గురువారం తాడపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు మొదటి బహుమతి పెద్దవడుగూరు మండలానికి చెందిన టీం గెలపొందడంతో ప్రైజ్ తో పాటు 30 వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. అలాగే రెండో బహుమతి నర్సాపురం తిమ్మేపల్లి గ్రామాలకు చెందిన వారికి 20 వేల రూపాయలు చొప్పున అందజేశారు అనంతరం యాడికి మండలం లో క్రీడలు నిర్వహించుకోవడానికి మైదానం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రాబోకాలంలో విద్యార్థుల కోసం ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాల పెద్ద అవుకు నాగరాజు, భోగాల కట్ట, బ్రహ్మానంద రెడ్డి, తిరుపతి రామ్మోహనం, పంచకట్టు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బీటీ ప్రాజెక్టు గెస్ట్ హౌస్ వద్దా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి గుమ్మగట్ట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఘనంగా వర్ధంతిని నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు నాయకులు వేశారు. బిటిపి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ వర్ధంతిని పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో కేపి దొడ్డి, నాగరాజు గోన బావి దానేంద్ర బి టి పి జయరాం రెడ్డి రమేష్ పులుకుంట చెన్నప్ప తాళ్లకేర్ల మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి కొత్త కాపు సత్తిరెడ్డి బి టి పి అంజి చిన్న కృష్ణయ్య తాళ్లకేర బద్రి రామకృష్ణ వెంకటేశులు వెంకప్ప వీరభద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక సంకల్ప సభకు తరలిన వైఎస్ఆర్సిపి శ్రేణులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** విజయవాడలో జరిగే సామాజిక సమతా సంకల్ప సభకు రాయదుర్గం నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. గురువారం సాయంత్రం రాయదుర్గం, కనేకల్, గుమ్మగట్ట, బొమ్మనహాల్, డి హీరేహాల్ మండలాలకు సంబంధించి రాయదుర్గం నియోజకవర్గం ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రత్యేక 10 బస్సులు బయలుదేరాయి. ఆయా మండలాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. శుక్రవారం విజయవాడలో సామాజిక సమతా సంకల్ప సభకు ముందుగా 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హీరేహాల్ మండలం నుండి బస్సుల్లో తరలి వెళ్లారు.

## సోమందేపల్లిలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో గురువారం ఎన్టిఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమందేపల్లి మండల టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని వెలుగెత్తి చాటాడని బడుగు బలహీన వర్గాలకు సంక్షేమంతో పాటు రాజకీయాలలో ఒక కొత్త ఒరవడి సృష్టించిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా మనిషి ఎన్టీఆర్ - బికె పార్థసారథి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం అభ్యర్థి బి.కె పార్థసారథి, ఆయన కుమారుడు సాయి కళ్యాణ్ లు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నందు విగ్రహానికి పూలమాలలు వేసి తరువాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మరణం లేని మహారాజుగా వెలుగొందుతున్నారని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావుని కొనియాడారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కూడు గూడు గుడ్డ అనే నినాదంతో పేదలకు పక్కా గృహాలు రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర దోవతి కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత నటసార్వభౌమ నందమూరి తారక రామారావుదని కొనియాడారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం బహిరంగ సభకు స్థల పరిశీలన

**-జిల్లా కలెక్టర్‌తో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి, యువనేత ప్రణయ్ రెడ్డి, అధికారులు పలు చోట్ల పరిశీలన**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ పట్టణంలో ఈ నెల 23న నిర్వహించే వైస్సార్ ఆసరా బహిరంగ సభ కోసం స్థలాన్ని జిల్లా కలెక్టర్ గౌతమి, నియోజకవర్గ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తదితరులు గురువారం పరిశీలించారు. డ్వాక్రా మహిళలకు వారి అకౌంట్లలో బటన్ నొక్కి నాలుగవ విడత సొమ్ము జమ కోసం నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సీఎం బహిరంగ సభ ప్రాంగణం, హెలిపాడ్ స్థలం, వివిధ వాహనాలు పార్కింగ్, మహిళలు, కార్యకర్తలు కూర్చునే స్థలాన్ని వారు పరిశీలించారు. రెండు రోజుల్లో సభా వేదిక స్థలాన్ని ప్రకటిస్తామని చెప్పారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, డిఎస్పీ నరసింగప్ప, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, ఇతర ఆర్అండ్ బి,విద్యుత్, ఫైర్, పంచాయతీ తదితర అధికారులు, వైస్సార్సీపీ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహిత పాలనకు నిలువెత్తు రూపం ఎన్టీఆర్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నందమూరి తారక రామారావు పేరే సంచలనమని, రాజకీయాల్లో ప్రభంజనం అనీ ప్రతి తెలుగు వాడి ఆత్మగౌరవం ప్రజాహిత పాలనకు నిలువెత్తు రూపం ఎన్టీఆర్ అని సంక్షేమ పథకాలు తారకమంత్రం ఎన్టీఆర్ అనిభవిష్యత్తులో ఎన్టీఆర్ ఆశయాలు కూడా కొనసాగుతామంటూ, ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీ టి ఆర్ రే నని జిల్లా కార్యదర్శి మల్లికార్జున జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య పేర్కొన్నారు. 28వ వర్ధంతి సందర్భంగా బెలుగుప్ప మండల కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ వైజ్ ఎంపీపీ తిమ్మప్ప, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, తగ్గుపర్తి రాజన్న, కంచి రాముడు దేవప్ప ఓబులేసు శివ, హరిజన తిప్పేస్వామి, అంగడి శ్రీరాములు, నాగభూషణ, ప్రవీణ్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కంబగిరి స్వామికి నివాళులర్పించిన అస్మిత్ రెడ్డి



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల పరిధిలోని నిట్టూరు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంబగిరి స్వామి కి గురువారం తాడిపత్రి టిడిపి ఇంచార్జ్ అస్మిత్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయండి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ఎంపీడీవో రఘు రామారావు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీల నందు సర్పంచులు ఎంపీటీసీలు గ్రామాల పరిధిలోని సమస్యలను అడిగి తెలుసుకుని ప్రణాళిక సిద్ధం చేస్తే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమతా సంకల్ప మానవహారం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు గురువారం సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మానవహారం కార్యక్రమం జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంజునాథ్, ఎంపీపీ లక్ష్మి సోమనాథ్ రెడ్డి, పోస్ట్ రామకృష్ణ, ఎంఎస్ రాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, ఎంపీడీఓ రఘురామరావు, ఎంఈఓ, శ్రీధర్ గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 28 మంది హెూంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**– అంత్యక్రియల ఖర్చులో భాగంగా రూ. 2.80 లక్షల విలువ చేసే చెక్కులు అందజేసిన జిల్లా ఎస్పీ**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో హెూంగార్డులుగా పని చేస్తూ వివిధ కారణాలతో ఇదివరకే చనిపోయిన 28 మంది కుటుంబాలకు జిల్లా పోలీసుశాఖ ఆర్థిక సాయం అందించింది. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ చేతుల మీదుగా గురువారం ఒక్కో కుటుంబానికి రూ. 10 వేలు చొప్పున 28 మంది హెూంగార్డుల కుటుంబ సభ్యులకు రూ. 2.80 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఇప్పటికే ఈ 28 కుటుంబాలకు చెందిన 28 మంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద హెూంగార్డులు ఉద్యోగాలు కూడా ఇచ్చారు. వీరంతా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా, ఆర్ ఐ హరికృష్ణ, ఆర్ ఎస్ ఐ మగ్బూల్ బాషాలు పాల్గొన్నారు.

## ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



అనంతపురం మేజర్ న్యూస్ : ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ 2024 సంవత్సర క్యాలెండర్ ను గురువారం నగరంలోని ఆ ట్రస్ట్ కార్యాలయంలో చైర్మన్ దంపెట్ల శివ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు ఆవిర్భావం నుంచి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, పేదలకు ట్రస్ట్ తరఫున నిత్యవసర వస్తువులు, ఆర్థిక సహాయక సహకారాలు అందించామని తెలిపారు. పేద విద్యార్థులకు చదువుల కోసం చేయూత అందించినట్లు తెలిపారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు వారికి కావాల్సిన క్రీడా దుస్తులు, కిట్లు సరఫరా చేశామని తెలిపారు. వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి అనాధ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వారి బాగోగులను తీసుకుంటున్నామని తెలిపారు. మనకు ఉన్నంతలో పేదలకు సాయం చేయడంకు మించిన తృప్తి మరొకటి లేదని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని దంపెట్ల శివ తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలను, తెలుగు పంచాంగం కలిపి ఒక సరికొత్త క్యాలెండర్ రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో-ఆర్డినేటర్స్ , పిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీరాములు, కాపుసేన తోట ప్రకాశ్, అనంతపురం క్రీడా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపు వాయిదా



శింగనమల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శుక్రవారం జరగవలసిన సదరం క్యాంప్ ను సోమ వారం నిర్వహిస్తున్నట్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ రమణ నాయక్ తెలిపారు. గురువారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల. ఇక సదరం క్యాంపు ప్రతి సోమ వారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మార్పును ప్రజలు గమనించగలరు తెలిపారు.

## ఏపీసీసీ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల నియామకంపై హర్షం



కదిరిటౌన్, మేజర్న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధినా యకత్వం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిళను నియమించడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కదిరి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ టిఎస్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ షర్మిళ బాధ్యతలు చేపట్టడం వల్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ బలోపేతం అవుతుందని, రాష్ట్రానికి శుభ సూచికమని, అలాగే దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి ఆశయ మైన యువనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేయడానికి వైఎస్ షర్మిళ కృషి చేస్తారన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ ప్రభంజనం సృష్టిస్తోందని తెలిపారు. జిల్లాతో పాటు కదిరి నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకొంటోందని హర్షం వ్యక్తం చేశారు.

## వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో నియోజకవర్గ ఇన్చార్జ్ సమావేశం..

తనకల్లు, మేజర్న్యూస్ : మండలంలోని వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో గురువారం వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ మక్బూల్ అహ్మద్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల సందర్భంగా నాయకులు, ప్రజా ప్రతినిధులతో చర్చించారు. అనంతరం ఆయనను పూల మాలలు, దుశ్శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కౌసల్య, శ్రీనివాసులునాయుడు, కొండామల్లికార్జున, నీలకంతారెడ్డి,, మస్తఫా, నాయకులు పాల్గొన్నారు.



# బీసీలకు పెద్దపీట వేసింది : టీడీపీ

**– జయహెూ బీసీ సదస్సులో.. మాజీ మంత్రి పల్లె**



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ తోనే బీసీలకు అన్ని రకాలుగా పెద్దపీట వేసి వారిని అన్ని రంగా లలో రాణించడానికి కృషి చేసింది తెలుగు దేశం పార్టీ నే అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలో మాజీ మంత్రి పల్లె జయహెూ బిసి బైక్ ర్యాలీ నిర్వహించి, అనం తరం స్థానిక ఐటిఐ నందు బీసీల సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు బీసీలు అన్ని రంగాల లో రాణించడానికి తెలుగుదేశం పార్టీ నేనని గుర్తు చేశారు. అదేవిధంగా బీసీ మహిళలకు చట్ట సభల్లో తెలుగుదేశం పార్టీలోనే అధిక ప్రాధాన్యత కల్పిం చిందని, ప్రస్తుత జగన్ రెడ్డి పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వం వచ్చాక బీసీలపై రోజు దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా తనకు తెలుగుదేశం పార్టీలో ఇన్ని పదవు లు దక్కాయి అంటే బీసీల సహకారమేనని ఆయన తెలిపారు. వారి రుణం తీర్చుకో వడానికి నిత్యము సేవలందిస్తానని, నా చివరి శ్వాస వరకు తెలుగుదేశం పార్టీలోనే ఉండి, ఈ ప్రాంత ప్రజలకు రాజకీయంగా సేవలు చేస్తానని, ఆయన పేర్కొన్నారు. 2024లో పుట్టపర్తి నియోజకవర్గం లో, తెలుగుదేశం జెండా, ఎగురవేయడం ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదేవి ధంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో బీసీలకు అన్ని రకాలుగా నష్టమే జరిగిందని, తద్వారా బీసీలు తెలుగుదేశాన్ని ఆదరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్య దర్శి సామకోటి ఆది నారాయణ, మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి ఓబుల్ రెడ్డి, ఆర్ఎంపీ జాకీర్, పీట్ల సుధాకర్, ఆరిఫ్, మహబూబ్ బాషా, సుధాకర, పంచ్ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, షబ్బీర్, చాంద్ భాషా, సీనా, ఎస్సీ సెల్ నాయకులు రామాంజనేయులు, శంకర, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, గంగాధర్, జయ, కొండే ఈశ్వరయ్య, అంజినప్ప, నాయకులు పాల్గొన్నారు.

## వీళ్లు మారరా..!

**– ఎన్టీఆర్ వర్ధంతి రోజునే బయటపడిన తమ్ముళ్ల బాహాబాహీ**

**– ఇప్పుడే ఇంత దరిద్రమైతే ఎలా అంటూ ప్రజలే ప్రశ్న**

**– నివాళులర్పించేందుకు వచ్చి తన్నుకున్న పచ్చ తమ్ముళ్లు**



అనంతపురం, మేజర్ న్యూస్ : పార్టీ కోసం జనసేన బిజెపి కమ్యూనిస్టులతో కలిసి అధికారాన్ని తామే చేపడతామని డబ్బాలు కొడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి రోజే ఇష్టం వచ్చినట్లు కొట్టుకున్న వైనం జిల్లా కేంద్రంలో బయటపడింది. పార్టీ కోసం శ్రమించే నాయకులు వీళ్ళ అంటూ ప్రజలు వారిని ప్రశ్నిస్తున్నారు. అనంతపురం అర్బన్ పరిధిలో వర్గ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. సాధారణంగా అధికార ప్రతిపక్ష పార్టీలు మాటలకు వాగ్వివాదానికి పాటుపడతాయి. కానీ అనంతపురం అర్బన్ లో పరిస్థితి వేరుగా ఉంటుందండి ఇక్కడ సొంత పార్టీ వాళ్లే ఆ పార్టీ వారిపై మాటల యుద్ధానికి దిగడం ఒకరిపై ఒకరు దూషించుకోవడం వివాదాలు వారే సృష్టించి వారే పోట్లాడుకోవడం ఇక్కడ ఆనవాయితీగా మారిపోయింది. వారిని సర్దుబాటు చేసుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన నాయకులు ఉండడం తెలుగుజాతి తెలుగుదేశం పార్టీ నాయకులు చేసుకున్న దౌర్భాగ్యంగా చెప్పవచ్చు. జిల్లా కేంద్రంలో అధికార ప్రతిపక్ష నాయకులు కొట్లాటలు చూసి ఉంటారు కానీ ఇక్కడ మాత్రం జెసి వైకుంఠం ప్రభాకర్ చౌదరి వర్గాలు ఒకరిని ఒకరు దూషించుకుంటూ తిట్ల దండకాన్ని ఎత్తుకున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు కొట్లాడుకుంటే సామాన్య ప్రజలు అక్కడి నుంచి పలాయనం చిత్తగిస్తారు. కానీ అనంతపురం అర్బన్ లోని జడ్పీ సమావేశ మందిరం సమీపంలో జెసి వైకుంఠ ప్రభాకర్ చౌదరి వర్గీయులు పోట్లాడుతుంటే అక్కడ ఉన్న అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మధ్యలో తామెందుకని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎన్టీఆర్ వర్ధంతికి నివాళులర్పించేందుకు వచ్చిన టిడిపి శ్రేణులు తాము ముందు అంటే తాము ముందని బాహబాహీ కి దిగారు. వీళ్ళ కలిసి పోటీ చేసి ఒకరిపై మరొకరు ఒకరిని మరొకరు గెలిపించుకునే పరిస్థితి ఉందా అంటూ ప్రజలే వీరిని ప్రశ్నిస్తున్నారు. వీళ్లను నమ్ముకుని ఇతర పార్టీలు బరిలోకి దిగితే వారి గుండు వారే కొట్టుకునే పరిస్థితి ఉంటుందని ఎద్దేవా చేస్తున్నారు. పార్టీ లేదు బొక్క లేదు అని ఆనాడు అచ్చం నాయుడు ఏమి ఉద్దేశంతో అన్నారు గానీ అనంతపురం అర్బన్ పరిధిలో మాత్రం ఎవరికి వారు యమునా తీరుతో పార్టీ లేదు బొక్క లేదు అన్నట్టుగానే వ్యవహరిస్తున్నారు. వీరిని నమ్ముకుని ఇతర పార్టీ నాయకులు బరిలోకి దిగితే ఇంకా అంతే సంగతులు అని అంటున్నారు.

## తెదేపాలో చేరిన బీజేపీ మండల అధ్యక్షుడు



గాండ్లపెంట, మేజర్న్యూస్ : మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దొనకొండ ఆనంద్ కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో తెదేపాలోకి చేరారు. పార్టీలో చేరిన ఆనంద్కు కండువా వేసి చంద్రబాబు ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో తెదేపా విజయానికి కంది కుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పనిచేస్తామని పేర్కొన్నారు.

## పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు

నల్లమాడ, మేజర్ న్యూస్ : స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను గురువారం నల్లమాడలో ఎంపీ డీవో కార్యాల ఆవర ణంలో ఉన్న ఎన్టీఆర్ కాస్యా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నందమూరి తారకరామారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినా రాయణ, మండల కన్వీనర్ మైలే శంకర, సర్పంచ్ రమావత్ భారతి, మహిళ నాయకురాలు మణి కుమారి, మైలే రామచంద్ర, పల్లపు జయచంద్ర మోహన్, జరిపిటి కృష్ణమూర్తి, మైనార్టీ నాయకుడు అశ్వక్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, బాలిరెడ్డి, మంజునాథ రెడ్డి, రవీంద్ర, అబ్బాస్ ఖాన్, పుట్ల రవీంద్ర, పాపారాయుడు, పి. ప్రతాప్, నరసింహులు, అగ్గి రాముడు, నర్సింహులు, రాము తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి జన్మదిన వేడుకలు..

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి జన్మదిన వేడుకలను వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుక్కరాయసముద్రం, శింగనమల మండల కేంద్రాల్లో ఉన్న సొసైటీ కార్యాలయాల ఆవరణంలో, గార్లదిన్నె మండలం, ఎంపిపి కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. నాయకులు మాట్లాడుతూ..నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పద్మావతి ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సాగునీరు అందించారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తూ ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఎమ్మెల్యేకు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీకి గుడ్ బై 50 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

### – కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పరిటాల శ్రీరామ్



ధర్మవరం మేజర్ న్యూస్ : తెదేపా అభ్యర్థి పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరం పట్టణంలో గల వైసీపీకి చెందిన 50 కుటుంబాలు కందికుంట భద్ర ఆధ్వర్యంలో పరిటాలశ్రీరామ్ సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పరిటాల శ్రీరామ్ పసుపు కండువా వేసి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఇచ్చి ప్రతి ఒక్కరిని గౌరవిస్తామని అందరూ కలిసి ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరేద్దాం అని అందుకుగాను ప్రతి ఒక్కరూ రానున్న 85 రోజుల్లో కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఆర్య వైశ్యులు



మడకశిర మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , వెండి తెర రారాజు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్ టి రామారావు వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మడకశిర పట్టణంకు చెందిన పలువురు ప్రముఖ ఆర్య వైశ్య యువకులు మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సంధర్బంగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త రత్నగిరి బ్యాంక్ యాజమాని మాకం రమేష్ బాబూ, సర్వోదయ కాలేజ్ కరస్పాండెంట్ నీలకంఠపురం ఆదినారాయణ, వ్యాపారవేత్తలు సిఎస్ కృష్ణమూర్తి, వెచ్చం రమేష్ బాబు, అనుచరులు టీడీపీలోకి చేరారు. పార్టీలో చేరిన ఆర్య వైశ్యులకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పసుపు కండువా వేసి టీడీపీలోకి సాధారంగా ఆహ్వానించారు . అనంతరం స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 28వర్ధంతి సందర్భంగా మంగళగిరి టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి గుండుమల తిప్పేస్వామి నివాళులు అర్పించారు. ఈయన వెంట మడకశిర పట్టణ వాణిజ్య విభాగం సంఘం అధ్యక్షుడు కట్ట కిషోర్ పాల్గొన్నారు.

## పేదల భవితకు, రాజకీయ ఎదుగు దలకు మార్గదర్శి ఎన్టీఆర్



తనకల్లు, మేజర్ న్యూస్ : పేదల భవితకు పునా దులు వేసి రాజకీయ ఎదుగుదలకు మార్గం చూపిన మహెూన్నత వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని 28వ వర్ధంతి సందర్భంగా తనకల్లు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడా ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పార్టీ శ్రేణులు నాయకులు కలిసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగున పడిన పేదల జీవితాలతో పాటు వారి అభివృద్ధికి సంక్షేమ పథకాలు మొదలైందే తెలుగు దేశం పార్టీ ఆవిర్భా వంతోనేనన్నారు. పెన్షన్ పతకం తోపాటు రెండు రూపాయలకే కిలో బియ్యం పేదల చదువుకు చేయూత కార్మికులకు భరోసా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపె ట్టిన ఘనత స్వర్గీయ నందమూరి రామా రావు కి దక్కుతుం దన్నారు. అలాంటి పార్టీ ఉనికిని పునికి పుచ్చుకొని ప్రతి తెలుగుదేశం కార్యకర్త 2024లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవ డానికి సైనికుల్లా పనిచేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, ఆనంద రెడ్డి, మహబూబ్, బాషా, హరి నాయక్, బ్రహ్మానం దరెడ్డి, బీసీ నాయకులు సోంపాలెం నాగభూషణ, పి.జీ మల్లికార్జున, ఎస్టి నాయకులు శ్రీరాముల నాయక్, చిన్నప్ప, చంద్రప్ప, మహిళా నాయకురాలు తోట సరోజమ్మ, శోభారాణి, ఇందిరా, హెూటల్ రఘు, పార్టీ శ్రేణులు నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## రొళ్లలో ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి

రొళ్ల, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకల కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు రొళ్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు జాతి గొప్పతనాన్ని దశ దిశల వ్యాప్తింపజేసిన విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు ఆంధ్రుల ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ గారి విగ్రహానికి పాలాభిషేకం పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొళ్ల మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేటి నుంచి కులగణన సర్వే : జాయింట్ కలెక్టర్



పుట్టపర్తి మేజర్ న్యూస్: సచివాలయ సిబ్బంది ద్వారా ఈనెల 19వ తేదీ నుంచి 28వ వరకు కులగణన సర్వే చేపట్టడం జరుగుతుందని శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కులగణన సర్వేపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తాసీల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కులగణన ప్రక్రియ శుక్రవారం నుంచీ ప్రారంభం అవుతుందని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కులగణన సర్వే నిర్వహించడానికి రంగం అయిందన్నారు. 19 నుంచి 28 వరకు పది రోజుల పాటు మొబైల్ యాప్ ద్వారా డోర్ టూ డోర్ సర్వే నిర్వహిస్తారని, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ, ప్లానింగ్, సంక్షేమ శాఖల నుండి ఎంపిక చేసిన సూపర్‌వైజర్ లు, మండల ప్రత్యేక అధికారులు, డివిజన్, జిల్లా అధికారులు ఈ సర్వేను పర్యవేక్షిస్తారన్నారు. గ్రామ / వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ ప్రతి సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి కులగణన చేస్తారని, దీని కోసం రూపొందించిన ప్రత్యేక యాప్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చిందన్నారు. కులగణన కోసం గ్రామ, మండల స్థాయి తోపాటు, జిల్లా స్థాయిలో, జోనల్ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు సైతం పూర్తి అయ్యాయని, ప్రజల సామాజిక స్థితిగతులను తెలుసు కోవడం కోసం కులగణన చేపట్టాలని ప్రభు త్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో సర్వే పకడ్బంధీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను రూపొందించడానికి, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఈ సర్వే వివరాలు దోహదపడతాయన్నారు. బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల వారికి మరింత మేలు జరుగుతుందని, ఈ సర్వే పూర్తిగా స్వచ్ఛందం అని,సేకరించిన సమాచారం ప్రభుత్వం వద్ద భద్రంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శివారెడ్డి, సిపిఓ విజయ్ కుమార్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

## పరిశ్రమ సమస్యల పరిష్కారానికి మెట్టు గోవిందరెడ్డి కృషి..

రాయదుర్గం, మేజర్ న్యూస్ : (హెచ్‌పిసిఎల్) పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని ఆ సంస్థ సిజిఎం హరిప్రసాద్, జిఎం–ఓఅండ్‌డి గోపాలకృష్ణ, జిఎం – ఎస్‌డబ్ల్యుజెడ్ సందీప్ రెడ్డి, డిజిఎం రాజేంద్ర కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కాలంగ విజయవాడ హెచ్‌పిసిఎల్ ఆయిల్ టర్మినల్ కి సంబందించిన ల్యాండ్ రిజిస్ట్రేషన్ కలిగిన జాప్యానికి గల కారణాలను సమర్పించిన హెచ్‌పిసిఎల్‌కు గత బోర్డు సమావేశంలో ఏపీఐఐసీ నిర్ణయం తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అనుమతుల విషయంలో జరిగిన జాప్యాన్ని పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకోవడం పారిశ్రామికవేత్తల పట్ల స్నేహపూర్వక స్వభావానికి నిదర్శనమి ఛైర్మన్ మెట్టుగోవింద రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని అనుమతులు వేగంగా వచ్చాయన్నారు.



## వచ్చే ఎన్నికల్లో జేసీ అస్మిత్ రెడ్డిని గెలిపించండి : దివాకర్ రెడ్డి



యాడికి, మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో మా తమ్ముడు కొడుకు జెసి అస్మిత్ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి ప్రజలను గురువారం మండల పరిధిలోని చందన దైవాలమడుగు గ్రామాల్లో విస్తృత పర్యటన చేశారు. గతంలో ఉన్న ముఖ్య నాయకులను ఇంటి వద్దకు వెళ్లి మరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అస్మిత్ రెడ్డిని గెలిపించాలని వారిని కోరారు. ముఖ్యంగా చంద్రబాబునాయుడు గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని పలు సంస్థలు ఏర్పడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, గోపాల్ రెడ్డి, చల్మారెడ్డి నీలకంఠారెడ్డి, శర్వారెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల నాగ శేఖర్, మధురాజు, పెయింటర్ విజయ్, అలవకుండా చందుతో పాటు భారీ ఎత్తున కార్యకర్తలు భారీ పాల్గొన్నారు.

# ధర్మవరం చేనేత కళాకారుడి మరో అద్భుత సృష్టి..

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. అంతేకాకుండా పట్టు వస్త్రానికి ఉపయోగించే జరిలో కూడా 8 రకాల రంగులు మేలవించడం జరిగిందన్నారు. తెలుపు, ఎరుపు, నీలం, కాషాయం, ఆకుపచ్చ, పసుపు, ఆరెంజ్ వంటి రకాల రంగులు జరీలో పొందపరిచారు.

### పట్టు వస్త్రం తయారీకి ఎన్ని రోజులు పట్టింది అంటే..

అయోధ్యలో జరిగే సీతారామ ప్రతిష్ట మహెూత్సవాలకు తయారుచేసే పట్టు వస్త్రానికి నాలుగు నెలల సమయాన్ని వెచ్చించినట్లు డిజైనర్ నాగరాజు పేర్కొన్నారు. రామాయణ కాండంలోని బొమ్మలను తీసుకొని గ్రాఫ్ గీయడానికి రెండు నెలల కాలం పట్టిందని, మగ్గంపై నాలుగు నెలలపాటు ఎంతోవ్యయ ప్రయాసల కోర్చి సీతారామ పట్ల ఉన్న భక్తి భావమే దిగ్విజయంగా పూర్తి చేసేలా చేసిందన్నారు. ఇందుకోసం తన మిత్రుడు సురేంద్రనాథ్ సహకారం వల్ల సాధ్యమైందని అని పేర్కొన్నారు. ఈ పట్టు వస్త్రం తయారు చేయడానికి రూ.5 లక్షలు ఖర్చయినట్లు డిజైనర్ పేర్కొన్నారు.

### సీతారాముల పట్ల భక్తి భావం వల్లే : డిజైనర్ నాగరాజు

సీతారాముల పట్ల తన భక్తి భావంతో పాటు ధర్మవరం పట్టు వస్త్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మరోసారి వారి దృష్టిని ఆకర్షించే విధంగా తన కళ నైపుణ్యం అంతా ఉపయోగించి పట్టు వస్త్రాన్ని తయారు చేశాను. నాలుగు సంవత్సరాలు నుంచి అయోధ్య రామ నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా హిందువులు అందరూ ఏకమై ఆర్థిక వనరులు సేకరించి సర్వాంగ సుందరంగా అయోధ్యలో ఆలయ నిర్మాణానికి చేశారు. అందులో తమవంతుగా చేనేత వస్త్రం పై అద్భుతమైన సీతారాముల పాలన ఘట్టాన్ని వివరిస్తూ తయారుచేసిన రామకోటి పట్టు వస్త్రాన్ని కానుకగా ఇవ్వాలని తలిచా. ఇందుకోసం రెండు నెలలపాటు రామాయణ కాండంలోని వివిధ రకాల బొమ్మలన్నీ సేకరించి గ్రాఫ్ గీసుకున్న తర్వాత మగ్గంపై నాలుగు నెలల పాటు శ్రమించి తయారు చేశారు. తయారు చేసే ముందు అయోధ్య రామాలయ పెద్దలను సంప్రదించి వారి సూచన మేరకు తయారు చేశాను. తయారుచేసిన పట్టు వస్త్రాన్ని 22వ తేదీన అయోధ్యలో సీతమ్మ అమ్మవారికి సమర్పించడానికి సిద్ధం చేశా.



# తెలుగువాడి సత్తాను చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్

**-ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** దేశంలో తెలుగువాడు ఉన్నాడు.. వాడి సత్తా ఇది అని చాటిచెప్పిన వ్యక్తి దివంగత నేత, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు, ఎన్టీఆర్ అని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి శ్రీరామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎవరైనా గొప్ప వ్యక్తులను వారి వర్ధంతి, జయంతి రోజున మాత్రమే తలుచుకుంటామని.. కానీ ఎన్టీఆర్ ని మాత్రం ప్రతి రోజు ఏదో ఒక సందర్భంలో తలుచుకుంటూనే ఉంటామన్నారు. 1982వరకు రాష్ట్రంలో పాలన కొన్ని వర్గాల వారికే పరిమితమైందని.. కానీ ఎన్టీఆర్ వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారు చట్టసభలకు వెళ్లారన్నారు. ఆయన చూపిన మార్గం నేటికీ స్ఫూర్తిదాయకంగానే ఉందన్నారు. ప్రత్యేకించి అప్పట్లో ధర్మవరం కొందరు అరాచక శక్తుల చేతుల్లో ఉంటే..ఈ ప్రాంతానికి ఎన్టీఆర్ స్వాతంత్ర్యం తెచ్చారని గుర్తు చేశారు. రాజకీయాల్లో అంతా కొత్త కొత్త ఆలోచనలతో వెళ్తుంటారని.. కానీ ఎన్టీఆర్ ఆలోచించిన విధంగా మనం వెళ్తే విజయం ఈజీగా సాధించవచ్చన్నారు. అందుకే ఆయన స్ఫూర్తిగానే ముందుకెళ్దామని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

# చేనేతల ఆత్మహత్యలు లేని ధర్మవరాన్ని చూపిస్తా

**-ధర్మవరంలో పాదయాత్ర నాకు చాలా నేర్పింది**
**-పాదయాత్రలో నా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తా**
**-టికెట్ విషయంపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దండి**
**-టిడిపి ఛార్జి పరిటాల శ్రీరామ్**

**ధర్మవరం మేజర్ న్యూస్....** చేనేతల ఆత్మహత్యలు లేని ధర్మవరాన్ని చూపిస్తానని.. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. తేదేపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 5రోజుల పాదయాత్ర నాకు ఎన్నో విషయాల్ని నేర్పిందన్నారు. ఎవరో చెబితే వినేది కాకుండా నేరుగా ప్రజలు చెబుతుంటే ఆ సమస్యల తీవ్రత ఏంటన్నది తెలిసిందన్నారు. ఇందులో ముఖ్యంగా హ్యాండ్ లూమ్ వ్యవస్థను కాపాడుకోలేకపోతే.. కచ్చితంగా ధర్మవరం కనుమరుగవుతుందన్నారు. అందుకే నా తొలి ప్రాధాన్యం.. హ్యాండ్ లూమ్స్ పరిరక్షణేనన్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా అన్ని రకాల స్కీమ్స్ వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. నేతన్నలపై పని ఒత్తిడి లేకుండా సాంకేతిక పరిజ్ఞానంతో వారికి సాయం అందిస్తామన్నారు. మరీ ముఖ్యంగా నారా లోకేష్ చేనేత రంగాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించారని.. చేనేతలకు ఎలాంటి కష్ట నష్టాలు లేకుండా హ్యాండ్ లూమ్ వ్యవస్థను కాపాడుతారన్నారు. మరోవైపు చేనేతల ఆత్మహత్యలు లేకుండా వారికి పని కల్పించడం, రుణాలు ఇవ్వడం వంటి వాటి మీద ప్రత్యేక దృష్టి పెడుతామన్నారు. మహిళల కోసం స్టిచ్చింగ్ యూనిట్లు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రధానంగా తాగునీరు విద్యుత్తు రోడ్లు డ్రైనేజీలు స్మశాన వాటికలో వంటి సమస్యలు తాండవిస్తున్నాయని అయితే ఎమ్మెల్యే ఫేస్బుక్ యూట్యూబ్లో నీతి వాక్యాలు బాగా చెబుతుంటారు అన్నారు. వాటిక లేక కూల్చిన గుంతలోనే మళ్లీ నాలుగైదు శవాలను పూడ్చేపరిస్థితి రావడం విచారకరమన్నారు. టీడీపీ హయాంలో నిర్మించిన రోడ్లు, డ్రైనేజీలే ఉన్నాయని.. ఇప్పుడు కూడా టీడీపీ అధికారంలోకి వచ్చాకే వీటి నిర్మాణాలు ఉంటాయన్నారు.



**-టికెట్ విషయంలో అపోహలు వద్దు..**

ధర్మవరంలో తాను పాదయాత్ర చేస్తుంటే.. చాలా మంది పరిటాల శ్రీరామ్ గా కంటే పరిటాల రవీంద్ర కొడుకుగానే చూశారని.. వారు నాపై చాలా నమ్మకం పెట్టుకున్నారని శ్రీరామ్ అన్నారు. అందుకే వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిటాల రవీంద్ర పేరు నిలబెడుతానన్నారు. ఒకరిద్దరు నా వద్దకు వచ్చి మిగిలిన నాయకుల లాగా నువ్వు కూడా ఎందుకు దూషణలు చేయవని అడిగారని.. దానిని నా సమాధానం ఒక్కటేనని.. నేను ఎవర్నో తిట్టడానికో లేక ప్రజలను ఉత్సాహ పరిచి రెచ్చగొట్టడానికో ధర్మవరం రాలేదన్నారు. నేను మొదట ధర్మవరం వచ్చినప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల వరకే అనుకున్నానని.. కానీ ఇక్కడ పరిస్థితులు చూశాక రాప్తాడు కంటే ధర్మవరంలోనే నా అవసరం ఎక్కువగా ఉందని భావించి ఇక్కడ రాజకీయాలు చేస్తున్నానన్నారు. అలాగే ధర్మవరంలో ఆస్తులు ఉన్న వారు, వ్యాపారాలు చేసుకునే వారికి టీడీపీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇదే సందర్భంగా గరికపాటి ప్రవచనాలు ప్రస్తావిస్తూ.. కొన్ని అసత్యపు మాటలు, పుకార్లు ఎంత ప్రమాదకరమో వివరించారు. ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని.. కచ్చితంగా ధర్మవరంలో టీడీపీ జెండా ఎగురవేసేది నేనేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణి కుమార్, పరిచే సుధాకర్, పురుషోత్తం గౌడ్ కొత్తపేట ఆది తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు సచివాలయాలు వారధులు

**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు జగనన్న వైపే**
**– రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్**

**సోమందేపల్లి, మేజర్న్యూస్ :** గ్రామాలలో సుపరిపాలన అందించడానికి సచివా లయాలు మంచి వారధి అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. సోమందేపల్లి మండలం తుంగొడు గ్రామంలో గురువారం మంత్రి సచివాలయం, ఆర్బీకే ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తుంగోడు గ్రామంలో సచివాలయం, ఆర్బీకె ప్రారం భించడం సంతోషకరమన్నారు. నేడు రాష్ట్రంలో ప్రతి పంచాయతీలో సచివాలయం, ఆర్బీకే లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి నిర్మించారన్నారు. దీని ఉద్దేశ్యం గాంధీ మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్దింపజయ డమేనన్నారు. గ్రామీణ ప్రజలకు తమ పంచాయతీ, గ్రామ పరిధిలోనే పాలనా సౌలభ్యం అందజే యడమేనన్నారు. నేడు ముఖ్యమంత్రి సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమర్థవంతంగా అమలు చేస్తున్నారని రానున్న రోజుల్లో రెండవసారి



జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నేడు టీడీపీ నాయకులు కేవలం ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిండమే లక్ష్యంగా పెట్టుకున్నారని అయా సచివాలయాల పరిధి లో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను చూస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. సమావేశంలో సర్పంచ్ గంగమ్మ, కన్వీనర్ నారాయణ రెడ్డి, ఎంపీపీ గంగమ్మవెంకట రత్నమ్మ, నాయకులు చల్లపల్లి ఈశ్వర్, ఎంపీటీసీ సరస్వతి, ఏఓ కవితారాని, ఈఓఆర్డి నాగరాజ రావు, పోలీసులు గ్రామస్థులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## త్రో బాల్ ఆసక్తి గలవారు పేర్లు నమోదు చేసుకోండి

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** త్రో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన సెలక్షన్ జరుగుతున్నట్లు అసోసియేషన్ కమిటీ సెక్రటరీ బొగురవి తెలిపారు తెలిపారు. ఆసక్తి గలవారు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. నమోదు చేసుకొనుటకు క్రీడాకారులు ఆధార్ కార్డు తప్పకుండ తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 8074793673,8978137522 లకు సంప్రదించవచ్చునని తెలిపారు.

## కుల గణన సర్వేకు ప్రజలు సహకరించండి

**- మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర కుల గణన డేటా సేకరణ ఈ నెల 19 నుండి 28వ తేదీ వరకు వార్డు వాలంటీర్లు, సచివాలయ కార్యదర్శులు ఇంటింటా సర్వే నిర్వహిస్తారని, ఇందుకు పట్టణ ప్రజలందరూ కూడా సరి అయిన సమాచారానికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ మీ వార్డులో వాలంటీర్లు కార్యదర్శులు వచ్చినప్పుడు సరియైన సమాచారాన్ని వరకు అందించితే అక్కడికక్కడే కుల గణనా ఆన్లైన్ యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కుల గణన సర్వేకు ప్రజలు ఎటువంటి ఆధారాలు ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు. వాలంటీర్లు, కార్యదర్శులు వచ్చినప్పుడు ఎవరైనా మిస్ అయితే వారికి తిరిగి ఐదు రోజులు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆన్లైన్లో నమోదు చేసిన తర్వాత ఇంటి యజమాని వేలిముద్రలచే మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున పట్టణ ప్రజలందరూ కూడా సకాలంలో సహకరించి, ఈ కుల గణన సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## 28వ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు ఈ చిన్నప్పయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, తులసి, మాజీ సర్పంచ్ అస్వత్త నారాయణ, వాల్మీకి చంద్ర, దాసరి రామంజి, అక్బర్, చంద్రశేఖర్, కనుమప్ప, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగువారి కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా సగర్వంగా నిలిపిన మహా మనిషి, రామారావు వర్ధంతి సందర్భంగా గోరంట్ల టీడీపీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవానరసింహప్ప, కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మైనార్టీ నాయకుడు ఉమర్ ఖాన్, అజమతుల్లా, బొబ్లిలి రామ్మోహన్, తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షులు బోయ కురుమాల జయరాం, రాష్ట్ర వాల్మీకి సాధికారిక డైరెక్టర్ బెల్లలా చెరువు చంద్ర, మండల అధికార ప్రతినిధి బోయ శ్రీనివాసులు, నీలకంఠ రెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్ పసుపులేటి శ్రీనివాసులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్కు ఘన నివాళులు

**-ఎన్టీఆర్ జీవిత చరిత్ర పుస్తకాలను విడుదల చేసిన సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పెనుకొండ నందు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ వద్ద మరియు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జీవిత చరిత్ర పుస్తకాలు విడుదల చేసి పుస్తకాలను పంచడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని బీసీ వర్గాలకు పెద్ద పీట వేసిన నందమూరి తారక రామారావును అలాగే మహిళలకు ఆస్తిలో సమాన భాగం కల్పించింది కూడా ఎన్టీఆర్ అని బడుగు బలహీన వర్గాలకు ఈరోజు రాజకీయ భిక్ష పెట్టినది కూడా ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి కీర్తిని చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్



అగళి మేజర్ న్యూస్: తెలుగు జాతి కీర్తిని దశదిశల చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని జెడ్పిటిసి ఉమేష్ కీర్తించారు. గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని జెడ్పిటిసి ఉమేష్,తెలుగుదేశం కార్యకర్తలతో కలిసి అగళి బస్టాండ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా ఎగరవేసి,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఎన్టీఆర్ అమర్ రహే అంటూ, జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ బతికి ఉన్నంతకాలం నిరుపేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన అన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాలు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనిని, ఎన్టీఆర్ యుగపురుషుడని కీర్తించారు. తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను యావత్తు ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ దే నన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని జెడ్పిటిసి కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వర్ధంతి వేడుకలో కన్వీనర్ కుమారస్వామి,జెడ్పిటిసి ఉమేష్,మాజీ సర్పంచ్ రవికుమార్,ప్రధాన కార్యదర్శి జయప్ప, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ లు నరసింహప్ప మల్లేష్,కోడిపల్లి ప్రెసిడెంట్ నరసింహప్ప,ఎంపీటీసీ చంద్రప్ప టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుగపురుషుడు ఎన్టీఆర్

### – మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాత మహానాయకుడు ,యువ పురుషుడు నందమూరి తారక రామారావు అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొని యాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గురు వారం కొండకమర్లలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసిన మహానుభావుడు ఎవరైనా ఉన్నారంటెఅది ఎన్టీఆర్ అన్నారు. బీసీల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావు కే దక్కుతుందన్నారు. నేడు పేదలు కడుపు నిండా తిండి తింటు న్నారు అంటే టీడీపీ హయాంలో తీసుకొ చ్చిన రూ.2 కిలో బియ్యం పథకమే కారణం అన్నారు. ఎన్ని జన్మలు ఎత్తినా ఎన్టీఆర్,చంద్రబాబు ల రుణం తీర్చుకోలేని దన్నారు. కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదల దైన్య స్థితిని గుర్తించిన నేత ఎన్టీఆర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :

రాష్ట్రంలో సుమారు నాలుగు దశాబ్దాల క్రితం తలదాచు కొన డానికి సొంత ఇల్లు, కడుపునిండా తినడా నికి తిండి లేని పరిస్థితులు ఎదు ర్కొంటున్న నిరుపేదల దుస్థితిని గుర్తించి, వారి జీవితాలను బాగు చేయాలన్న ఆశ యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహోన్నత వ్యక్తి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు అని, ఆయన ఆశయాల సాధన తెలుగు వారందరి కర్తవ్యం అని గోనుగుంట్ల సూర్య నారాయణ వర్గీయులు పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురు వారం గోనుగుంట్ల వర్గీ యులు భారీ బైక్ ర్యా లీ నిర్వహించి, స్థానిక బస్సు షెల్టర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఇవాళలో అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియా డారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు బ్రెడ్లు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిరుపేద సమాజంలో తోటి వారితో పాటు గౌరవప్రదంగా, ఆత్మాభిమానంతో జీవిం చాలన్న ఆశయంతో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కాగానే ప్రతి నిరుపేద కడుపునిండాలన్న ఆశయంతో దేశంలోనే ప్రథమంగా రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించారని, నిరుపేదలకు కల్పిం చాలన్న ఆశయంతో పక్కా ఇళ్ల నిర్మాణం, వారి అవసరాల నిమిత్తం అర్హులందరికీ పింఛన్ల మంజూరు, మహిళా స్వయం సాధి కారత కోసం ఆస్తిలో సమాన హక్కు, రాజకీ యాలలో ప్రాధాన్యత కల్పించారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజకీయాలలో రిజర్వేషన్ల శాతం పెంచారన్నారు. సమా జమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని ప్రకటించిన గొప్ప సంఘసంస్కర్త స్వర్గీయ నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. ఏ ఆశయ సాధన కోసం ఎన్టీఆర్ పోరాడారు, ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నారా యణస్వామి, దేవేం దర్ రెడ్డి, లక్ష్మీనారా యణ, రెడ్డప్ప, జయ కృష్ణ, బాల భాస్కర, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

### – ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మాజీ ఎమ్మెల్యే అత్తర్



కదిరి, మేజర్ న్యూస్ : స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడు కల ను గురువారం మాజీ ఎమ్మె ల్యే అత్తర్ చాంద్ బాషా ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వ హించారు. పట్టణం లోని మున్సిపల్ కార్యా లయం వద్దను న్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా తో పాటు, టిడిపి నాయ కులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం మీడియాతో మాజీ ఎమ్మెల్యే చాంద్ బాషా మాట్లాడుతూ ఎన్టీ ఆర్1982వ తెలుగు దేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే కారం చేపట్టి, అప్పటి కాంగ్రెస్ పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించి స్వేచ్ఛ ఇచ్చారని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సంబరాలు జరుపుకోవడం జరిగింద న్నారు. కూడు, గూడు, గుడ్డ అనే నిదానంతో ముందుకొచ్చి ప్రజలకు ఎన్నో సంక్షేమ అభి వృద్ధి పథకాలు అమ లు చేశారని కొనియా డారు. ఎన్టీఆర్ ఎన్టీఆర్ అడుగుజాడల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నడు స్తూ ఆయన పథ కాలు అమలు చేయ డంతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరికీ సమన్యా యం చేశార ని పేర్కొన్నారు. అనం తరం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రమంలో టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు ఎన్టీఆర్

### – కదిరిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

### – మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన



కదిరి, మేజర్న్యూస్ : ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయు డు దివంగత నందమూరి తారకరామారావు అని తెదేపా నాయకులు కొనియాడారు. గురువారం తెదేపా వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు 28వ వర్ధింతిని తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగానే పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, కాలేజ్ సర్కిల్లో ఉన్న ఎన్టీఆర్ల విగ్రహాలకు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు పార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు స్వేచ్ఛ లభించిందని, కూడు, గూడు, గుడ్డ నినాదంతో పాటు రెండు రూపాయికే కిలో బియ్యం, ఆస్తిలో ఆడబిడ్డకు హక్కు ఇలా అనేక సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ అమలు చేసి, తెలుగు ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచారన్నారు.

**రక్తదాన శిబిరానికి విశేష స్పందన :**

స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోదాదేవి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కందికుంట వెంకటప్రసాద్ ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలోని మండలాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. దాదాపుగా 331మంది రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో కందికుంట యశోదాదేవి సైతం పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసి నాయకులు, కార్యకర్తలను యశోదాదేవి అభినందనలు తెలపడంతోపాటు ప్రశంసాపత్రాలు సైతం అందించారు. అలాగే జనసేన పార్టీ నాయకులు సైతం రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేశారు.కార్యక్రమంలో పెనుకొండ తెదేపా నాయకురాలు సవితమ్మ, పర్వీన్భాను, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భైరవప్రసాద్, బ్లూమూన్ చైర్మన్, జనసేన నాయకులు మంచి శివశంకర్, కౌన్సిలర్ అల్పాముస్తఫా, తెదేపా పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, బంగారు క్రిష్ణమూర్తి, కటిక ఖాదర్బాషా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి



నల్లచెరువు, మేజర్ న్యూస్ :

దివంగత నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రము లోని బస్టాండ్ కూడలిలో తెలుగు దేశంపార్టీ జెండాను ఆవిష్కరించి. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవ నినాదంతో తెలుగు దేశం పార్టీని స్థాపించిన అతి తక్కువ కాలం లోనే అధికారం చేపట్టి గతంలో కాంగ్రెస్ పాల నకు చరమగీతం పాడి న ఏకైకవ్యక్తి ఎన్టీఆర్అని ఆత్మ గౌరవానికి నిలువెత్తు రూపం ఎన్టీఆర్ రాజకీయం అన్నారు. త్రికరణ శుద్ధి గా ఆశయాలను కొనసాగిస్తామన్నారు.తెలుగు జాతి ఉన్నంత వరకూ ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నీరుపేద ఎస్సీ, ఎస్టీ, బిసి, బడుగు బలహీన వర్గాలకు కూడు, గుడ్డ, మొదటి ప్రాధాన్యత గా కిలో రూపాయి బియ్యం, జనతా వస్త్రాలు ప్రవేశ పెట్టార న్నారు, రాముడు, కృష్ణుడిగా తెలుగు వారి గుండెల్లో పదిలంగా నిలిచా రన్నారు. మైనార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బార్ బషీర్అ హ్మద్, మాజీఎంపీపీ మాబూ సాబ్, సింగల్ విండో మాజీప్రెసిడెంట్ ఎద్దుల అంజినప్ప, రాజశేఖర్ రెడ్డి, రమణా రెడ్డి, రమేష్, కిరణ్, నాగరాజు, గుత్తా ప్రసాద్, సతీష్, అల్లాబకాష్, సుబ్బయ్య, చంద్ర, మల్లికార్జున, లక్ష్మీ నారాయణ, వేమయ్య, శ్రీనివాసులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# తెలుగువారి ఔన్నత్యాన్ని చాటిన ఎన్టీఆర్ : మాజీ ఎమ్మెల్యే



మడకశిర మేజర్ న్యూస్ : తెలుగు జాతి ఔన్నత్యాన్ని నాలుగు దిశల వేద జల్లింపజేసిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావుఅని మాజీ ఎమ్మెల్యే ఈరన్న కొనియా డారు. దివంగత నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం మడకశిర పట్టణంలో ఎన్టీఆర్ కూడలిలో ఆయన ఈరన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగానివాళ్ళుఅర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్య విధాన ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రేడ్డు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి నందమూరి తారక రామారావు మరణం లేని మహారాజుగా వెలుగొందు తున్నారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తిగా చరిత్ర పుటల్లో నిలిచారని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కూడు గూడు గుడ్డ అనే నినాదంతో పేదలకు పక్కా గృహాలు రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర ,దోవతి పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు గారిదని కొనియాడారు. వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కన్వీనర్ వివిం పాండురంగప్ప, మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, అశ్వతమప్ప, మాజీ ఎమ్మెల్యే ఈరన్నతనయుడు డా" సునీల్ కుమార్, మాజీ మున్సిపల్ చేర్మెన్ ప్రకాష్, తాలూకా రైతు అధ్యక్షులు రాజగోపాల్, మాజీ మండల కన్వీనర్ రామాంజినేయులు, కెంచప్ప, బుజ్జి, టి. డి. పల్లి మంజునాథ్, కళ్లుమర్రి ఎంపీటీసీ నగేష్,అచ్చ%శీ%పల్లి రమేష్, పత్తి కుంట నరేష్, ఈశ్వర్ సాగర్, శివ,శీనా, మూర్తి నాయక్, కరియన్న, శ్రీనివాసులు, రమేష్, మాలింగప్ప,మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, రంగనాథ్, అజయ్, గోపాల్, చిన్నయ్య ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : జాయింట్ కలెక్టర్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. గురువారం "నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు " పథకంలో భాగంగా పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటనారాయణ, ఓఎస్డి చంద్రమౌళి రెడ్డి, ఈ ఈ నాగరాజు, ఏఈలు గౌసుముద్దీన్, ప్రవల్లిక పలువురు లబ్ధిదారులు హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా పేద కుటుంబాలకు ఇంటి స్థలాలను మంజూరు చేయడమే గాక ఇళ్ల నిర్మాణాలను కూడా చేపట్టి అర్హులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకులు అందిస్తున్న రుణాల నేపథ్యంలో పేద కుటుంబాలపై భారం పడకుండా పావలా వడ్డీకే రుణాలు అందిస్తూ ఆపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తున్నదని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఉపయోగించే స్వయం సహాయ బృందాల రుణాల చెల్లింపు పై వడ్డీ మొత్తాన్ని చెల్లించడం జరిగిందన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలు సత్వరమే ప్రారంభించాలని, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక బృందాల్లోని మహిళలకు ఒక్కొక్కరికి రూ. .35,000 లు బ్యాంకుల ద్వారా 54,441 మందికి రూ.191.80కోట్లు లబ్ది కాగా ఇందులో 14,420 మందికి మొదటి దశ వడ్డీ రియంబర్స్మెంట్ కు గాను రూ. 1,58,87,909 ల మెగా చెక్కును జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు.

# ఎంతో మందికి రాజకీయ భిక్ష పెట్టిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్..

- ఎన్టీఆర్ పిలుపుతోనే పరిటాల రవి రాజకీయాల్లోకి వచ్చారు...
- ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పరిటాల సునీత వ్యాఖ్యలు...
- రామగిరి పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం...

రామగిరి మేజర్ న్యూస్: రెండు తెలుగు రాష్ట్రాల్లో మహనీయుడు ఎన్టీఆర్ ఎంతో మందికి రాజకీయ భిక్ష పెట్టారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆయన కారణంగానే చాలా మంది కీలకమైన పదవులు చవి చూశారని ఆమె వ్యాఖ్యానించారు. రామగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళర్పించి, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఎన్టీఆర్ తో తమ కుటుంబానికి ఎంతో బంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు ఎన్టీఆర్ పిలుపుతోనే ప్రజాపోరాటాల్లో ఉన్న పరిటాల రవీంద్ర రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు మా కుటుంబం అంతా నందమూరి, నారా కుటుంబంతోనే ఉందన్నారు. భవిష్యత్ లో కూడా తమ ప్రయాణం ఆ రెండు కుటుంబాలతోనే ఉంటుందని స్పష్టం చేశారు. చాలా మందికి ఎన్టీఆర్ రాజకీయంగా ప్రాధాన్యం కల్పించారని.. ఆయన వల్లనే చట్టసభలకు కూడా వెళ్లారని అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితోనే తాము ముందుకు వెళ్తామని.. మరోసారి తెలుగుదేశం పార్టీని గెలిపించి ఆయనకు నిజమైన నివాళి అర్పిద్దామని సునీత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ



సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, రాప్తాడు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, రాప్తాడు బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్, మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, రాప్తాడు మహిళ సంఘం అధ్యక్షురాలు సుకన్య, నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా ఎస్సీ అధ్యక్షుడు సుబ్బరాయుడు ,యూనిట్ ఇంచార్జ్ గుర్రం శ్రీనివాసులు, రైతు సంఘం అధ్యక్షులు పూజారి అక్కులప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు టిడిపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

### పేదలందరికీ ఇళ్లు" లబ్ధిదారులకు

# వడ్డీ రీయంబర్స్ మెంట్ పంపిణీ

**– జిల్లాలో 8,697 మందికి రూ.85.58 లక్షల లబ్ధి – జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి సొంత ఇంటి కలను నిజం చేస్తూ.. "నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు" లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్మెంట్ అందించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, డీఆర్డీఏ , హౌసింగ్ పిడి నరసింహారెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సావిత్రి, హౌసింగ్ ఈఈ లక్ష్మీనారాయణమ్మ, హౌసింగ్ డిఈ కృష్ణారావు, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ "నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు" కింద జిల్లాలో 8,697 మందికి 85,58,852 రూపాయల లబ్ధి కలగడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 53,426 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 188 కోట్ల 22 లక్షల రూపాయల రుణాలు అందించడం జరిగిందన్నారు. అందులో అర్హులైన లబ్ధిదారులకు ఈరోజు వడ్డీ రీయింబర్స్మెంట్ అందించడం జరిగిందన్నారు. ఇళ్ల నిర్మాణానికి ఉపయోగించే ఎస్హెచ్జి రుణాల చెల్లింపుపై వడ్డీ మొత్తాన్ని చెల్లించడం జరిగిందని తెలిపారు. 35 వేల రూపాయలు చొప్పున అడ్వాన్స్ తీసుకోని వారు కూడా తీసుకునేలా వారికి తెలియజేయాలన్నారు. ఇ ప్రభుత్వం అందించిన వడ్డీ రీయింబర్స్మెంట్ ని లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, తదితరులు లబ్ధిదారులకు 85,58,852 రూపాయల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయాలు తెలియజేశారు.

### పారిశుద్ధ్యం మెరుగుకు

# ప్రత్యేక చర్యలు – కమిషనర్

అనంతపురం కార్పొరేషన్ ,మేజర్ న్యూస్:
పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కమిషనర్ మేఘ స్వరూప్, ఆదేశించారు. గురువారం శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇంజినీర్ల తో కమిషనర్ మేఘ స్వరూప్ తమ చాంబర్ నందు సమావేశం నిర్వహించారు. చెత్త సేకరణ, తరలింపు కు తీసుకోవాల్సిన చర్యలపై పలు ఆదేశాలను జారీచేశారు. 1 నుంచి ఆరు సర్కిల్ లలో చెత్త నిర్వహణను సంబంధిత సిబ్బంది విధిగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కార్మికులపై వదిలేసి ప్రేక్షక పాత్ర పోషిస్తే ఉపేక్షించేది లేదన్నారు.. ప్రతి డివిజన్ నుంచి చెత్త తరలించేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు కంపోస్టు యార్డుకు చెత్త తరలించాలన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం తీసుకోవాలని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు సైతం చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండ కార్మికుల చేతికి ఇవ్వాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కమిషనర్ రమణా రెడ్డి, ఈఈ సూర్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## 20న నవోదయ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు పూర్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:




ఈనెల 20న నిర్వహించనున్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ప్రభుత్వ పరీక్షల సహ కమిషనర్ హెచ్ గోవింద్ నాయక్, నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. గురువారం నగరంలోని ఉపాధ్యాయ భవన్ లో ప్రవేశ పరీక్ష ఏర్పాట్లపై వారు చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. 20న ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు జిల్లాలో 34 పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షకు 8,857 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా, పకడ్బందీగా జరిగేలా పర్యవేక్షించాలని వారు సూచించారు.

## అక్రమ మద్యం రావాణాకు అడ్డుకట్ట : సెబ్ సీఐ

మడకశిర మేజర్ న్యూస్ : ఎన్నికల సమయం ఆసన్నమవుతున్న తరుణంలో కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా తరలివచ్చే మద్యాన్ని అరికట్టడంలో భాగంగా చర్యలను వేగవంతం చేసామని సెబ్ సిఐ భార్గవ రెడ్డి తెలిపారు.ముఖ్యంగా నియోజకవర్గంగా సరిహద్దు గ్రామాలపై దృష్టి సారించి క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తం చేసి అక్రమ మద్య రవాణాను కట్టడి చేస్తూ ,మద్యం విక్రయదారులపై నిఘాను ముమ్మరం చేశామన్నారు . సెబ్ డి ఎస్ ఇ ఓ, విష్ణు అద్వర్యం లో ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా సరిహద్దు ప్రాంతాలపై నిఘా ఉంచి జరిపిన దాడుల్లో మడకశిర సెబ్ స్టేషన్ పరిధిలో గుడిబండ మండలం జంబులబండ గ్రామ శివార్లలో కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూక కొత్తూర్ నివాసి వీరాంజనేయ వ్యక్తి నుండి 500 (90 ఎం ఎల్) రాజా విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాదీనం చేసుకొని అరెస్ట్ చేసి నిందితుడిని రిమాండ్ పంపించామన్నారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ ఐ ఫరూక్ అజాం సిబ్బంది సాల్మన్ రాజు, రవీంద్ర సువర్ణ పాల్గొన్నారని తెలిపారు.



# బకాయి వేతనాలు చెల్లించాలనడమే కార్మికుల పాలిట శాపమా?

**-సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులకు ఐదు నెలల కాలంగా పెండింగ్ లో ఉన్న బకాయి వేతనాలు చెల్లించకుండా ఉంటే వారి జీవనం ఎలా కొనసాగుతుందని, ప్రభుత్వం, కాంట్రాక్టర్లు కార్మికులను కట్టు బానిసలుగా భావిస్తూ వారి పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం దుర్మార్గపు చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ విమర్శించారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో రాంభూపాల్ స్థానిక సిపిఎం ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తమకు 5 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని శ్రీ రామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు కోరడం వారి పాలిట శాపంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేతనాలు అడిగినందుకు వారి పట్ల కర్కశంగా ప్రవర్తించి కార్మికులపై క్రిమినల్ కేసులు బనాయించడం ప్రభుత్వం వారి పతనాన్ని వారే కొనితెచ్చుకున్నట్టు గుర్తు చేశారు. అనంతపురం పార్లమెంటు సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాలతో అధికారం ఉందన్న గర్వంతో ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ ఏహసాన్ భాష, కొందరు సర్పంచులు దుర్మార్గంగా పైపులు ధ్వంసం చేయడం సరికాదన్నారు. అదేవిధంగా అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడాన్ని పునరాలోచించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కనీసం ఒక్క కేంద్రాన్ని



కూడా నడపకపోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రభుత్వం అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని అమలు చేయడం అంటే సమ్మెను విచ్చిన్నం చేసే ప్రయత్నంలో భాగమేనని దుయ్యబట్టారు. అంగన్వాడీలు ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఈనెల 23న ఉరవకొండకు వచ్చే సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీలకు శుభవార్త ప్రకటించాలని ఆశిస్తున్నట్లు రాంభూపాల్ తెలిపారు. అనంతరం స్థానిక రిజిస్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శిబిరానికి వెళ్లిన రాంభూపాల్ వారికి సంఘీభావం తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు అంగన్వాడీలకు అండగా ఉంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ వారిలో మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, వెంకటేశులు, సూర్యనారాయణ, వినోద్ పాల్గొన్నారు.

# కరువు సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ఖరీఫ్ మరియు రబీ సీజన్లో రైతులు సాగుచేసిన పంటలు మొత్తం వర్షా బావ పరిస్థితుల వల్ల తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎలాంటి సహాయక చర్యలు కూడా చేపట్టలేదని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సి .జాఫర్ అన్నారు. గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే అనంతపురం జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయని కరువు మండలాలుగా కూడా ప్రకటించిందని పంట నష్టం అంచనా వేయడానికి 11 మంది ఐఏఎస్ అధికారుల కేంద్ర బృందం పంకజ్ యాదవ్ ఆధ్వర్యంలో స్వయంగా కరువు పరిస్థితులను పరిశీలించి నివేదికలను ప్రభుత్వానికి పంపినప్పటికీ ఇప్పటివరకు రైతులకు ఎలాంటి సహాయక చర్యలు గాని నష్టపరిహారాన్ని గాని అందించలేదని ఆయన ఆరోపించారు. అప్పులు చేసి పంటలకు పెట్టుబడులు పెట్టిన రైతులు చేసిన అప్పులు తీర్చలేక బలవంతంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ సంవత్సరం ఒక కుడేరు మండలంలోని 16 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రైతులందరూ కూడా కూలీలుగా మారుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోకూడదని ప్రభుత్వాలపై పోరాడి సాధించుకోవాలన్నారు. రైతుల కోసం సిపిఐ పార్టీ నిరంతరం అండగా ఉంటుందన్నారు. కేంద్రంలోని మతతత్వ బిజెపి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని బిజెపి పార్టీకి తెలుగుదేశం మరియు జనసేన పార్టీలు దూరంగా ఉండాలన్నారు. ఇండియా కూటమిలోకి ఈ రెండు పార్టీలు రావలసిన అవసరం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓడిపోతాడు అని తెలిసి ఎమ్మెల్యేలను ఎంపీలను బదిలీలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి వైఎస్ఆర్ పార్టీలను ఓడించాలని ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సిపిఐ పార్టీ చైతన్య సభలను నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, గొర్రెలు, మేకలు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతులయ్య, ఉరవకొండ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి జే .మల్లికార్జున, సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, కూడేరు కార్యదర్శి నారాయణమ్మ, పార్టీ నాయకులు శ్రీరాములు తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని

# వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయండి

**-జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు పెద్దన్న**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మూడు రోజులపాటు తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖల మంత్రుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడము జరిగిందని, ఈ సమావేశంలో ఎంపీపీల సంఘం అధ్యక్షులు చిల్లబండ్ల పెద్దన్న పాల్గొని రాష్ట్ర సమస్యలపై వినతి పత్రం కేంద్ర మంత్రి కపిల్ పాటిల్ కు అందించడం జరిగింది. ఈ వినతి పత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ చాలా కీలకమైన వ్యవస్థఅని దేశంలో ఎక్కడ లేనటువంటి విధంగా సచివాలయం తీసుకువచ్చి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్న పంచాయతీరాజ్ వ్యవస్థ చాలా కీలకమైన వ్యవస్థని గ్రామీణ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్లు క్లీన్ అండ్ గ్రీన్ వ్యవస్థను పటిష్టంగా అమలుపరుస్తున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మరింత తోడ్పాటుగా కేంద్రం ప్రభుత్వం నిధులు కేటాయించి పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయుటకు మరియు విజయవంతంగా అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని, అదేవిధంగా గ్రీన్ అంబాసిడర్ ద్వారా మురికి కాలువలు క్లీనింగ్ కు నిధులు కేటాయింపు చేయాలని నిరంతరం కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లా రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలని కోరుతూ జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మరియు బెలుగుప్ప మండల అధ్యక్షులు చిల్లబండ్ల పెద్దన్న వినతి పత్రం అందజేశారు.

## అంబేద్కర్‌ను

# అవమానించిన వారికి గుణపాఠం తప్పదు

**ధర్మవరం మేజర్ న్యూస్.**



బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన వారికి గుణపాఠం తప్పదని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మిత్తిగొల్ల వరదరాజులు హెచ్చరించారు. గురువారం సమావేశంలో ఆయన మాట్లా డారు. అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్య జీవన పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేరు మార్చడం పట్ల ఆయన ఆగ్రహంవ్యక్తం చేశారు. అంబేద్కర్ పేరు మార్చి దళితులను అవమానపరిచారని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని ఓ శక్తి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచయిత ఓ మహనీయుడని కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి రిజర్వేషన్లు రూపొందించారన్నారు. మహనీయుడు విదేశంలో చదువుతున్న విద్యార్థుల కోసం గత ప్రభుత్వంలో విదేశీ విద్య కోసం ఆర్థిక సాయం చేసుకుంటూ వస్తోందన్నారు. ఇప్పుడు జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ లాంటి ప్రపంచ మేధావి కించపరిచేలా వ్యవహరించడం సభ్య సమాజమే తలదించుకునేలా చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో దళితుని జగన్కు ఓటు ద్వారా గుణపాఠం చెప్పే పరిస్థితి ఆసన్నమైందన్నారు. పిల్లల ప్రైవేట్ కాలేజీలో చదువుకోవడం ముఖ్యమంత్రి జగన్ కు ఇష్టం అనిపిస్తోందన్నారు. దళిత వ్యతిరేక విధానాలతో ప్రవర్తిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. దళిత సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 27 పథకాలు కూడా రద్దుచేసి రోడ్డున పడేసారన్నారు. ఓ డ్రైవర్ వైసీపీ ఎమ్మెల్సీ అవమానకరంగా చంపి డోర్ డెలివరీ చేశారంటే దళితుల పట్ల వైసిపికి ఎంత చిత్తశుద్ధి ఉందో చెప్పగానే తెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ దళిత నాయకులు సీసీ కొత్తకోట మాజీ సర్పంచ్ నరసింహులు, అంజి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయ విజేత ఎన్‌టి రామారావు

**- మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : జనహృదయ విజేత కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని, కోట్లాదిమంది జన హృదయాలలో ఈనాటికీ వారు గూడు కట్టుకొని ఉన్నారని గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరులు నారాయణస్వామి యాదవ్, అరవిందరెడ్డి, డిష్ రాజు, తుంపర్తి పరమేష్ , చిలకం సూర్యనారాయణ రెడ్డి, నారాయణస్వామి, వీర నారప్ప శివానగర్ సూరి తెలిపారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయం లోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాల్లో మహా నాయకుడిగా వెండితెరపై రారాజుగా వెలు గొంది, తెలుగుదనానికి చిరునామాగా నిలిచారని తెలిపారు. సామాజిక వ్యవస్థ కోసం రాజకీయ వ్యవస్థలే ఉండాలే కానీ, రాజకీయ వ్యవస్థ కోసం సామాజిక వ్యవస్థ ఉండకూడదు అన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం అని తెలిపారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించడానికి సమర్థిస్తూ ఎన్టీఆర్ చూసేవారని, రాయలసీమ దుర్భిక్షం, చైనా దురాక్రమణ జరిగిన సమయంలో అమర జీవుల కుటుంబాలను ఆదుకోవడం కోసం, దివిసీమ ఉప్పెన సందర్భంలోనూ జోల పట్టి ఊరురా తిరిగి నిధులు సేకరించి బాధితులను ఆదుకున్న మహనీయుడని తెలిపారు. ఎన్టీఆర్ సతీమణి బసవతారకం పేరుతో క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించి లక్షలాది మంది క్యాన్సర్ రోగులకు సేవలు అందించారని తెలిపారు. అంతేకాకుండా సినీ రంగంలో సాంఘిక పౌరాణిక జానపద చారిత్రక చిత్రాల్లో ఈ తరహాలో నటించిన నటులు మరొకరు కనిపించరని వారు తెలిపారు. పౌరాణిక పాత్రలకు ప్రాణ ప్రతిష్ట చేసి భగవంతుని రూపాలను సజీవంగా తెలుగు ప్రజల మనసుల్లో నిలిచిపోయేలా చేశారని తెలిపారు ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన వాడే నిజమైన నాయకుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాప్తాటి రాము, నబి రసూల్, సయ్యద్ బాబా, ఏలుకుంట్ల అప్ప స్వామి, జగదీష్, రాజారెడ్డి, పోతుకుంట రామకృష్ణ, శ్రీనివాసులు, దర్శనమల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు నందమూరి తారకరామారావు

**– జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి , టిడిపి లీగల్ అడ్వైజర్ న్యాయవాది రాధాకృష్ణ**



మడకశిర మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు తమ్ముళ్ళు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సంధర్భంగా జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి , లీగల్ సెల్ అడ్వైజర్ రాధాకృష్ణ 'రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తిలు మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడని కీర్తించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. వెండి తెరపైన , రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియా డారు. తెలుగు వారి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింప చేసిన నేత ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళు న్నారన్నారు.రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతినా ర్జించారన్నారు.తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసానికి, ఆత్మగౌరవానికి ఎన్టీఆర్ మారుపేరుగా నిలిచార న్నారు. రాజకీయ పార్టీని ప్రారంభించి తొమ్మిది నెలల్లో అధికారం చేజిక్కించుకున్న ఘనత ఎన్టీఆర్కు దక్కిందన్నారు. అణగారిన వర్గాలు, వెనుకబడిన వారి సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, ముఖ్యమంత్రిగా ఆయన పాలన ఎందరికో మార్గదర్శకంగా నిలిచారని చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడిన మహానేత ఎన్టీఆర్ ఎన్నటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తమ ఆరాధ్యనేత వర్ధంతిని పరిష్కరించుకొని రక్తదానం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ వర్ధంతి వేడుకల్లో గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప' డాక్టర్ సెల్ తాలూకా అధ్యక్షుడు డాక్టర్ కృష్ణమూర్తి ' కల్లుమరి సర్పంచ్ నాగరాజు , పట్టణ మండల కన్వీనర్లు మనోహర్ ' లక్ష్మీనారాయణ ,తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు , నాయకులు పుల్లయ్య చౌదరి , సుబ్బారెడ్డి , రాజు ,రవీంద్ర రెడ్డి , మార్కెట్ బాబు , కౌన్సిలర్ ఉమాశంకర్' సుబ్బరాయుడు , కోట్ల రంగేగౌడ్ , వెంకటాద్రి , రంగనాథ్ ' రామకృష్ణ. నాయక్ ,మంజునాథ్ , సోషియల్ మీడియా కోఆర్డినేటర్లు బేగార్ల ర్లపల్లి రవి , చంద్ర , తదితరులు పాల్గొన్నారు

## మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి

**– ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు మధ్యంతర మృతిని వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో ఏపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహులు హాజరై మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్న 12వ పిఆర్సి ఇంకా ఆలస్యమవుతున్నందున సత్వరమే 30% మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలన్నారు. ఈ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా 11వ పిఆర్సి బకాయిలు ఇవ్వకుండా సాచివేత ధోరణి అవలంబిస్తుందనీ, అపరిస్కృతంగా ఉన్న అనేక ఉద్యోగ ఉపాధ్యాయ రంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిఏ బకాయిలు సరెండర్ లీవ్ పిఎఫ్ లోన్లు అదేవిధంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ లోన్ లు తక్షణమే మంజూరు చేయాలన్నారు. విద్యారంగానికి విఘాతం కలిగిస్తున్న జీవో నెంబర్ 117 ని రద్దుచేసి వేలాది మంది ఉపాధ్య పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్ ఎస్ సిరాజుద్దీన్ ప్రసంగిస్తూ మధ్యంతరభృతిని మరియు ఇతర దర్ఘకాలిక అపరిస్కృత సమస్యలను పరిష్కరించకపోతే ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో దశల వారి ఉద్యమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు సతీష్ కుమార్, సర్దార్ వలి, వన్నప్ప, లక్ష్మీనారాయణ, బాల రామ్మోహన్, రంగనాయకులు, వేణుగోపాల్, సాంసన్, ఓబులేష్ నస్రుల్లాహ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి..



గార్లదిన్నె మేజర్ న్యూస్ : నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటి మడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో మండలం కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా నిరుపేదలకు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ ..1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకి దక్కుతుందని ఆయన చలవే బడుగు బలహీనవర్గాలకు రాజకీయ బిక్ష పెట్టిన నాయకుడు నందమూరి తారక రామారావు అని రాష్ట్రంలోనే ప్రతి ఒక్కరికి సరైనయం చేసిన వ్యక్తి అప్పట్లోనే నిరుపేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి అందుకే ఆయన మరణించి 28 సంవత్సరాలు అవుతున్న ఆయన సేవలు తెలుగుదేశం పార్టీ నేటికీ కొనసాగిస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య మండల కన్వీనర్ పాండు, బాలకృష్ణ, చంద్రశేఖర్, గోరుకోటి వెంకటేష్, శ్రీనాథ్ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ డే

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యలయాల్లయం ఔషధ కళాశాలలో " నేషనల్ యూత్ ఫెస్టివల్" సంబరాలలో భాగంగా గురువారం "నేషనల్ స్కిల్ డెవలపమెంట్ డే" నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12నుండి 19వ తారీకు వరకు నేషనల్ యూత్ ఫెస్టివల్ జరపాలని మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ నెహ్రూ యువ కేంద్రం కు సూచించారు. యన్ వై కె ఆధ్వర్యంలో కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యన్ యస్ యస్ యూనిట్ -1 సహకారంతో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ డే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యన్ వై కె ప్రోగ్రాం ఇన్చార్జి శ్రీనివాసులు , యస్ కెయు యన్ యస్ యస్ కోఆర్డినేటర్ ప్రొఫ్. డి. మురళీధర్ రావు ,యస్ కె యు కాప్స్ ప్రిన్సిపాల్ డా. జి. సోమశేఖర్ ,ముఖ్య అతిథి గా బి. యల్.యన్. ప్రసాద్, యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ సత్య సౌమ్య , భోధన బోధనేతర , విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత యొక్క భాధ్యత చాలా వుందని, దేశానికి వెన్నెముక లాంటి వారని, ప్రతి ఒక్క రంగం లో వారు చురుగ్గా పని చేస్తూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని ముఖ్య అతిథి ప్రసంగించారు.



## దేగల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి



శింగనమల మేజర్ న్యూస్ :నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను జిల్లా జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వర్యంలో శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జెండాను ఆయన ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత నందమూరి తారక రామారావు కి దక్కుతుందని ఆయన చలవే బడుగు బలహీనవర్గాలకు రాజకీయ బిక్ష పెట్టిన నాయకుడు నందమూరి తారక రామారావు అని, ఆయన బిక్ష వల్ల బడుగు బలహీనవర్గాలు రాజకీయ నాయకులుగా ఎదిగారని కొనియాడారు.ఆయన మరణించి 28 సంవత్సరాలు అవుతున్న ఆయన సేవలు తెలుగుదేశం పార్టీ నేటికీ కొనసాగిస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు, జిల్లా బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి కోయగూర పెద్దన్న, దేగల హరీష్, దేగల కిరణ్, లక్ష్మన్న, గొంగటి ఓబుళపతి, జి వెంకటేష్ , గొంగటి శేఖర్, లక్ష్మయ్య గండే కృష్ణమూర్తి, ఆదిరెడ్డి కురుబ శంకరప్ప బోయ నాగేంద్ర, వడ్డే నల్లప్ప, వడ్డే రామంజి, దండు సూరి, బెస్త రంగయ్య , గంగాధర బోయపుల్లప్ప డి ఓబుళపతి జి నల్లప్ప కురుబ నల్లప్ప, డి ఓబులేసు, మల్లికార్జున, డి రమేష్, రామయ్య ,డి నాగేంద్ర ,పెద్ద ఓబులేష్ ,సోమనాథ్ తేజ చిన్న నల్లప్ప పెద్ద నల్లప్ప వడ్డే రామదాస్ పెద్ద ఓబయ్య, కొండన్న ,బండి ఎర్రి స్వామి , బెస్తనారాయణ స్వామి, పూల కుంట నారాయణస్వామి తిరుపాలు సూరి ఈడిగ వన్నప్ప డి సూర్యనారాయణ శ్యాం ప్రసాద్ రెడ్డి బోయ లక్ష్మినాథ్ తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చెరగని స్థానం

**– తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు**



శింగనమల మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలంనరసానాయుడు ఆదేశాల మేరకు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు , సీనియర్ నాయకులు అబ్దుల్ జిలానీ అధ్వర్యంలోసమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన వ్యవస్థాపకులు, కలియుగ యుగపురుషులు, అన్న విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి గురువారం ఘనంగా నిర్వహించారు. శింగనమల మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టిన పేదలపెన్నిధి, జనతా వస్త్రాలను పంపిణీ చేసినా రెండు రూపాయలకి కిలో బియ్యం పథకాన్ని పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ గారని కొనియాడారు, ఆయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కక్షతో మహిళ హత్య



ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ : తనతో తీసుకున్న సొమ్ము చెల్లించకపోగా, తనతో ఉన్న సన్ని హిత్యాన్ని విడచి మరో వ్యక్తితో సన్నిహితంగా మెలగడంతో తనకు దూరమవుతుందన్న కక్ష పెంచుకొని, నమ్మిం చి అడవి ప్రాంతం లోనికి తీసుకువెళ్లి ఓ మహిళను దారుణంగా హత్య చేసిన సంఘ టన వెలుగు చూసింది. ముదిగుబ్బ సీఐ యతేంద్ర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు ఆదినారాయణ అనం తపురంలో జీవిస్తున్నా డని, నగరంలోని రామనగర్ కు చెందిన ధరిశా లక్ష్మీదేవి (53) అనే మహిళతో అక్రమ సంబంధం కొనసాగించే వాడని, ఈ నేపథ్యంలో నిందితుడు లక్ష్మీదేవికి ఐదు లక్షల రూపాయ లు బదులు ఇచ్చాడని, ఆ సొమ్ము తిరిగి చెల్లిం చాలని ఒత్తిడి చేయ డంతో ఆమె నిర్లక్ష్యం వహించడం, అదే సమయంలో వ్యక్తితో సన్నిహి తంగా మెలగడంతో భరించలేని నిందితు డు ఆ మహిళను నమ్మించి మంగళవా రం మండల పరిధిలోని పులివెందుల ఘాటు వద్ద గల అటవీ ప్రాంతానికి తీసుకొని వెళ్లి ఆమె ఆదమర్చి ఉన్న సమయంలో ఆమె కొంగుతో గొంతు నులిమి హత్య చేసి పారిపోయాడన్నారు. లక్ష్మీదేవి కనిపించక పోవడంతో ఆమె రెండ వ కుమార్తె నందిని, ఆమె బంధువులు పలుచోట్ల వెతికిన, ఫలితం లేకపోవడంతో నిందితుడు ఆదినారా యణ ను ప్రశ్నించ దంతో జరిగిన సంఘ టన, ప్రదేశాన్ని వారికి తెలిపాడన్నారు. తక్షణమే వారు బంధువులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని వారు తెలిపిన వివ రాల మేరకు అటవీ ప్రాంతంలో పరిశీలిం చగా మృతురాలి శవం లభించిం దన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు సిఐ తెలిపారు.

# నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌ను కలిసిన ఆర్‌ఈఎఫ్ నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :అనంతనగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన స్వరూప్ ను గురువారం ఆయన చాంబర్లో ఆర్ ఈ ఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్. రామచంద్ర ,గౌరవ అధ్యక్షుడు వలగొండ రామకృష్ణ, రాయలసీమ అధ్యక్షుడుఎండి నాగభూషణ, బీసీ ఓబీసీ సంఘం అధ్యక్షుడు పిడుగు శ్రీనివాసులు, జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ గోవిందు, రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా మాజీ కన్వీనర్ చిన్నాన్న మృతికి పల్లె నివాళి



నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీ నర్ బి.కేశవరెడ్డి చిన్నాన్న వేమారెడ్డి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మం డల పరిధిలోని దొన్ని కోట గ్రామానికి వెళ్లి భౌతికయాన్ని సంద ర్శించి పూలమాల వేసి నివాళు లర్పిం చారు. ఆయన తోపాటు టీడీపీ నాయకులు, కార్యక ర్తలు ఉన్నారు.

## కదిరిలో వైసీపీకి షాక్

### – చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరిన పవన్‌కుమార్‌రెడ్డి



కదిరి, మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండగా కదిరి అధికార వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. కదిరి నియోజకవర్గ వైసీపీ యువ నాయకులు, వాల్మీకి విద్యా సంస్థల అధినేత పవన్‌కుమార్‌రెడ్డి కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో టీడీపీలోకి చేరారు. పవన్‌కుమార్‌రెడ్డికి చంద్రబాబు నాయుడు కండువా వేసి ఆహ్వానించారు. నియోజకవర్గంలో తెదేపా విజయానికి కృషి చేయాలని సూచించారు. కాగా గత కొంత కాలంగా పవన్‌కుమార్‌రెడ్డి తెదేపాలో చేరడం ఖాయమని ఇప్పటికే పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఆ చర్చను నిజం చేస్తూ గురువారం చంద్రబాబు సమక్షంలో పార్టీలోకి చేరారు. కాగా పవన్‌కుమార్‌రెడ్డి వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. పవన్‌కుమార్‌రెడ్డి తెదేపాలోకి చేరడంతో త్వరలోనే ఆయన అనుచరులంతా తెదేపా కండువా కప్పుకోడం జరగనుంది. పవన్‌కుమార్‌రెడ్డితో పాటు 14వ వార్డు కౌన్సిలర్ మహబూబ్‌బాషా, కదిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామక్రిష్ణారెడ్డి, భార్గవరెడ్డి, మైనార్టీ నాయకుడు హిదయతుల్లా, అలీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో అన్నదానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:తెలుగు జాతి గొప్పదనాన్ని దశ దిశలా వ్యాపింపజేసిన, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ఆంధ్రుల ఆరాధ్య దైవం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతిని గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు, ఆసుపత్రులలో బ్రెడ్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గడిపూడి నారాయణస్వామి, హిందూపూర్ పార్లమెంటు శశాంక్ చౌదరి మాజీ కన్వీనర్లు పిల్లల వేణుగోపాల్, సూర్యనారాయణ, మనోరంజన్, వెంకటనారాయణ ,రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, వాల్మీకి సాధికార అధ్యక్షుడు కందల ఓలపతి ,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బెస్ట్ తిమ్మరాయుడు, నియోజవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రమేష్, పార్లమెంటు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుజ్జల వెంకటేశం తెలుగు అధ్యక్షత అంకే ఆనందు తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి లక్ష్మి దేవమ్మ, ఆత్మకూరు మండలం గ్రామకం అధ్యక్షుడు బొమ్మయ్య ఓ ఓబుల పత్తి మైనార్టీ బాబా సీనియర్ నాయకుడు రామదాసు చికెన్ వల్లి అక్కులప్ప మాజీ డీలర్ బాల నాయక్ ముట్టాల నరసింహులి పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగునిపై హత్యాయత్నంకు ప్రయత్నించిన వారిని అరెస్టు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లాలో వికలాంగుడు రాజశేఖర్ రెడ్డి పై హత్యాయత్నంకు ప్రయత్నించిన వ్యక్తులను అరెస్టు చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకొని హత్యాయత్నానికి పాల్పడిన నిందితులు ఎంతటి వారైనా తక్షణమే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పుట్టపర్తి ఎస్పీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, విహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు స్వరప్పా, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, ఎంఎస్పి సీనియర్ నాయకులు నిషార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు కీర్తి, పౌరుషాలకు నిలువెత్తు రూపం ఎన్టీఆర్ : టిడిపి నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వందేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన మహామహులైన ఢిల్లీ పెద్దల వెన్నులో వణు కు పుట్టించి, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలలోనే అధికార పీఠాన్ని అధిరోహించి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని జాతీయ పార్టీల నేతలను ఒకే వేదిక పైకి తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావుకు చెందుతుందని మం డల టిడిపి కన్వీనర్ కరణం ప్రభాకర్ గురువారం మండల కేంద్రం లో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి పేర్కొన్నారు. ఉదయం స్థానిక బస్సు షెల్టర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వెన్నెముక, స్వాభిమానం లేని రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు ఢిల్లీ పెద్దలు ఆదేశాలను పాటిస్తూ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిం చారని, రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి సంక్షేమం లేక ప్రజలు ఇబ్బందులు పడు తున్న సమయంలో, ఆంధ్రుల మదరాశీ లుగా పిలువబ డుతున్న ఆ సమయంలో ఆంధ్రుల ప్రత్యేక గుర్తింపు కోసం ఆంధ్రుల పౌరుషాన్ని తట్టి లేపి, ఆత్మగౌరవ నినాదంతో అధికారం సాధించి తెలుగువారి సత్తా ప్రపంచానికి చాటారన్నారు. పౌరు షంతోపాటు ప్రజా సంక్షే మం కోసం పరిపాల నలో పలు విప్లవాత్మక చర్యలు చేపట్టార న్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న పటేల్ పట్వారి విధానం రద్దు, ప్రజలకు అందుబా టులో ప్రభుత్వ సేవలు అందాలన్నీ ఆశ యంతో మండల వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. తక్కువ ధరతో రైతులకు విద్యు త్, భూమిశిస్తు తొల గింపు, రెండు రూపా యలకే కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపి ణీ, పక్కా ఇల్లా నిర్మాణం, అర్హులం దరికీ పింఛన్లు పంపిణీ, మహిళలకు ఆస్తిలో సమాన వాటా, బీసీల కు వెనుకబడిన వర్గాల కు, మహిళలకు రాజకీయ పదవులలో రిజర్వేషన్ల ప్రాధాన్యత పెంచడం జరిగిం దన్నారు. కాంగ్రెస్ కుట్రలో భాగంగా పదవీచ్చుదు కాగా ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట పెద్ద ఎత్తున జాతీయ నాయకులతో కలిసి ఆందోళనలో నిర్వహించారన్నారు. పార్లమెంటులో ప్రతి పక్షంగా ప్రాంతీయ పార్టీని ఏర్పాటుచేసిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుంది అన్నారు. తెలుగు కీర్తి, పౌరు షాలు, ఆత్మగౌరవం కు నిలువెత్తు రూపం ఎన్టీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర విభాగ కార్య దర్శి రమేష్ బాబు, పట్టణ కన్వీనర్ మనోహర్, తుమ్మల సూరి, ఆనందు, సంకేపల్లి రమేష్, సూర్య శేఖర్ రాజు, పీరా, తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఎమ్మెల్యే రైతు విజయ సంకల్ప పాదయాత్ర ప్రారంభం

నల్లమాడ, మేజర్ న్యూస్ :
పుట్టపర్తి నియో జకవర్గం శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నేడు (శుక్రవారం) నల్లమాడ మండలంలోని నల్లగొండ ఎనుముల వారిపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారం భించనున్నట్లు మండ ల కన్వీనర్ కే. సూర్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పొరకల వెంకటరమణలు తెలిపారు. ఎంతో మహోత్తరమైన కార్యక్రమాన్ని రైతన్నల కోసం సంకల్పించిన 193 చెరువులకు నీరు అందించడమే ధ్యే యంగా ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి కృషిచేసి కాలువల నిర్మాణాలకు రూ.863 కోట్లు నిధులను మంజూరు చేయించి, నేడు ఆ పనులకు భూమి పూజ చేసి శ్రీకారం చుట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తం గా ఉన్న అన్ని మండ లాల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యక ర్తలు తదితరులు హాజరై పాదయాత్ర ని విజయవంతం చేయాలని కోరారు. తొలిరోజు నల్గొండ ఎనుములవారిపల్లి పల్లి, చంద్రాయినిపల్లి, కే. బత్తలపల్లి, పాత బత్తలపల్లి, తోలేటి పల్లి, పుల్లగూరపల్లి, కమ్మవారి పల్లి, నల్ల సింగయ్య గారి పల్లి, నల్లమాడ క్రాస్ ,ఎద్దుల వాండ్ల పల్లి తండా, మూలప్పగారిపల్లి, మసకవంకపల్లి, కురుమాల వరకు పాద యాత్రను కొనసాగించి, రాత్రికి కురుమాలలో బస్సుచేసి తిరిగి శనివారం పాద యాత్రను కొనసాగిం చినట్లు తెలిపారు.

## ఎన్టీఆర్ 28 వర్ధంతి.. ఘన నివాళి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో గురువారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆదర్శ విద్య సంస్థల అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెద్దరాసు సుబ్రమణ్యం అనంతరం మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్య దైవం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజకీయాలలో నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు మరణం లేని జననం తెలుగు వాడికి చాటిచెప్పిన యుగ పురుషుడు పేద, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28 వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీసీ వర్గాలకు పెద్ద పీట వేసిన నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, వాల్మికి సంఘం జిల్లా అధికార ప్రతినిధి లోచర్ల పెద్దన్న,అగ్రహారం వారదాప్ప, లక్ష్మి నారాయణ,శంకర, మారలా చెన్నప్ప నాయుడు,గణేష్,గిరిప్రసద్ అర్వెటి రాజు,హరి, దురమప్ప, రాజేష్, బోయరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వచ్ఛత దేవాలయం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం.. శ్రీరామ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా చేపట్టిన దేవాలయ స్వచ్ఛత కార్యక్రమం లో భాగంగా గురువారం స్థానిక పాత ఊరులోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయం, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ప్రతి హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిర క్షణకు, భావితరాలకు మన సంస్కృతి సాంప్ర దాయాల ప్రాము ఖ్యతను అందించ డంలో భాగంగా శ్రీరామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతల పంపిణీ, శ్రీరాముని చిత్రపటం కలిగిన జెండాలను అందిస్తున్నామన్నారు. హిందూ సంస్కృతి సాంప్రదా యాలు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం అందిం చాలన్నారు. ఇందులో భాగంగా స్థానిక దేవా లయాల పరిశుభ్రత అభివృద్ధికి చేయూ తనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్, గోపాల్ రెడ్డి ,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చీరలు పంపిణీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రుల ఆరాధ్య దైవం యుగపు రుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వర్ధంతి సందర్భంగా నల్ల మాడ ఎంపీడీవో కార్యా లయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు జె.కృష్ణ మూర్తి, దళవాయి వెంకటనారాయణ, సిమెంట్ పోలన్న, పల్లపు జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు హమాలీలు, నిరుపేద లకు సుమారు 200 మంది కి స్వర్గీయ నంద మూరి తారకరా మారావు 28వ వర్ధంతి సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నూతన వస్త్రాలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ అన్న ఎన్టీఆర్ నాడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేడు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి అన్నారు. ఈ క్రమం లోనే ప్రస్తుత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గం వ్యాప్తం గా ఆరు మండలాలలో విస్తృతంగా పర్యటించి సామాజిక కార్యక్ర మాలు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజక వర్గంలో బీసీలకు టికెట్ కేటాయిస్తే తాము కూడా బీసీలు తరఫున పోటీ చేయ డానికి సిద్ధంగా ఉంటామన్నారు. దీంతో నియోజకవర్గంగా విశిష్టంగా పర్యటించి సేవా సామాజిక కార్యక్రమాలను నిర్వ హిస్తున్నట్లు పేర్కొ న్నారు. స్వర్గీయ నందమూరి తారకరా మారావు ఆశయాలను నెరవేర్చడానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా ఉంటామన్నారు. కార్య క్రమంలో నారప్ప, రామప్ప, చిన్న వెంకట రాముడు తదితరులున్నారు.

## ఘనంగా గిడుగు రుద్రరాజు జన్మదిన వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సమన్వయకర్త నచ్చు బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా అని కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రాణమిచ్చే నిజమైన సైనికుడిగా అట్టడుగున ఉన్న పార్టీ జలసత్వాలు నింపిన నేత అని కొనియా డారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ గాంధీ, భార్గవ్ యాదవ్, నరసింహ, గణేష్, ఆదినారాయణ, కిషోర్, రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి ఎంపీ అభ్యర్థి శాంతమ్మను కలిసిన స్టూడియో సురేష్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా పుట్టపర్తి ఎస్పీ కార్యాలయంలో గురువారం హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మను బుక్కపట్నం సూర్య స్టూడియో యజమాని సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి సత్యసాయి బాబా ఫోటోనే అందజేశారు రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొంది మంచి మెజార్టీ రావాలని తెలియజేశారు

## ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటంకు టిడిపి నాయకులు గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు యం.యస్.రాజు, సింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బుక్కరాయ సముద్రం మాజీ జెడ్పిటిసి కె.రామలింగా రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధిపర్వాతనేని శ్రీధర్ బాబు , మండల కన్వీనర్ అశోక్ కుమార్, ఈ కార్యక్రమంలో ఎస్. నారాయణస్వామి, కేసన్న, లక్ష్మీనారాయణ, రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్ కె వెంకటేష్, అనిల్ చౌదరి,మాజీ ఎంపీటీసీనారాయణస్వామి, తెలుగు యువత నాయకులు నరేంద్ర యాదవ్, మాజీ సర్పంచ్ మల్లేష్, రామనాయుడు, రంగమ్మ, వలి, బాబయ్య, హరి, అక్కులప్ప, రామకృష్ణారెడ్డి, నాయుడు, పెద్దయేతున్న మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎమ్మెల్యే దుద్దుకుంట పాదయాత్ర

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : డాక్టర్ వైయస్సార్ రైతు విజయ సంకల్ప పాదయాత్రను దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం నుంచి ప్రారంభిస్తారు. గురువారం ఈ మేరకు పుట్టపర్తి వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నల్లగొండ రిజర్వాయర్ వద్ద భూమి పూజ చేసి పైలాన్ని ఆవిష్కరించనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నేటి నుంచి పది రోజులపాటు 102 గ్రామాల మీదుగా 163 కిలోమీటర్లు ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలోని 193 చెరువులకు హంద్రీనీవా జలాలను అందించడమే ధ్యేయంగా చేపట్టిన ఈ పాదయాత్ర విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కోరారు. ఈ విజయ సంకల్ప యాత్రను దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేపట్టారన్నారు. చివరి పదవరోజు పుట్టపర్తి రూరల్ మండలంలోని చెర్లోపల్లి లో భారీ బహిరంగ సభ తో ఈ పాదయాత్ర ముగుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డి.ఎస్.పి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లు గురువారం డిఎస్పి శ్రీలత తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలలో భాగంగా తనకల్లు పోలీస్ స్టేషన్లో డిఎస్పి తనిఖీ చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. స్టేషన్ లోని కేసుల వివరాలు, రికార్డులను తనిఖీ చేయడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను, వాహ నాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో మండ లములో ఇలాంటి అవాంఛనీ సంఘ టనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ నరసింహులు, పోలీస్ సిబ్బంది శివ ప్రసాద్, నాగరాజు, ధనంజయ ఓబులేసు, నారాయ ణస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# అని కార్యక్రమాల్లోనూ భాగస్వాములను చేయాలి

### – సమగ్ర శిక్ష ఏపీసీకి ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం నాయకులు విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న ఎస్ ఎస్ సి, ఇతర పరీక్షల విధి నిర్వహణ, ప్యానల్ ఇన్స్పెక్షన్ లు, సైన్స్ సెంటర్ కార్యక్రమాలలో ఎస్సీ ఎస్టీ హెచ్ఎంలు, ఎంఈఓ లకు అధికారులకు తగిన ప్రాధాన్యం కల్పించాలని ఆ సంఘం నాయకులు సమగ్ర శిక్ష ఏపీసి వర ప్రసాద్ రావుకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ అనంతపురం, పుట్టపర్తి జిల్లాలలో 2016 నుంచి ఏర్పడి విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడిచే అన్ని రకాల కార్యక్రమాలలోనూ తమ వంతు భాగస్వామ్యాన్ని చేయాలని కోరారు. ఇటీవల జరిగిన డిసిఇబి, డివైఈవో ప్యానల్ ఇన్స్పెక్షన్, సైన్స్ సెంటర్ కార్యక్రమాలలో ఎస్సీ ఎస్టీ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వబడలేదని డిఈవో కు వివరించారు. గత 12 సంవత్సరాలుగా అన్ని రకాల ప్రోగ్రాముల లోనూ మా వంతు కృషిని ఎల్లప్పుడూ విద్యాశాఖ, సమగ్ర శిక్ష వారికి అందిస్తూ వస్తున్నామని తెలిపారు. రిపబ్లిక్ డే , ఆగస్టు 15 కార్యక్రమాలలో భాగంగా జిల్లాస్థాయిలో కలెక్టర్ ద్వారా అందించే బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డుల కేటాయింపులో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ల ద్వారా ఎస్సీ ఎస్టీ హెడ్మాస్టర్లకు, ఎంఈఓ1లకు, ఎంఈఓ 2 లకు అవార్డులు ఇచ్చే లా సహకరించాలని కోరారు. మహిళా ప్రధానోపాధ్యాయులు, ఇతర ఆరోగ్య కారణాలతో ఇబ్బంది పడుతున్న హెడ్మాస్టర్లకు సుదూర ప్రాంతాలలో కాకుండా అనుకూలమైన ప్రాంతాలలో ఎస్ఎస్సి డ్యూటీలను కేటాయించాలని కోరారు. ఇబ్బందిగా ఉన్నవారికి డ్యూటీ నుంచి మినహాయింపు కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈఓ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఉద్యోగుల గైర్హాజరుపై సభ్యుల ఆగ్రహం

### – గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలనిసభ్యుల వినతి



రొళ్ల, మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి విద్యుత్ శాఖ ఏఈతో పాటు సంబందించిన ఉద్యోగులు గత నాలుగు సర్వ సభ్య సమావేశాలకు గైర్హాజరు కావడంతో సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలని సంబంధిత ఉద్యోగులు నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారని సభ్యులు ఆగ్రహంతో గురువారం సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఉన్నత అధికారులకు నివేదిక పంపుతు నోటీసు జారిచేయాలనీ సభ్యులు పట్టుబడ్డారు. ఆలాగే మారు మూల గ్రామాలకు ఆర్టీసీ బస్సులు లేకపోవడం వలన ప్రయాణికులు వృద్ధులు, పేదలు మండల కేంద్రానికి చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్నట్లు దింతో గ్రామాలకు బస్సులు నడిపి సౌకర్యాలు కల్పించాలని సభ్యులు ఆర్టీసీ అధికారులను కోరారు.రాష్ట్ర రోడ్డు రవాణాకు సంబందించి గత సమావేశంలో ఇదే సమస్యపై అధికారిని నిలదీసిన వారిలో చలనం లేదన్నారు.అనంతరం మండల డివిజన్ స్థాయి అధికారులుతమ శాఖల వారీగా ప్రభు త్వ పథకాలు, రాయితీలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజా ప్రతినిధులు కూడా పంచాయతీల వారీగా సమస్యలను వివరించారు. పంచాయ తీల్లో అభివృద్ధి పనులు చేపట్టడానికి అవసరమైన నిధులు కావాల ని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనంతరాజు, ఎంపీపీ కవిత, ఎంపీడీఓ ఆజాద్, వైస్ ఎంపీపీ లు నాగరాజు, రత్నమ్మ, సీడీపీఓ నాగ మల్లేశ్వరి, సూపర్ వైజర్ సన్నమ్మ, ఏఓ రాజ్యలక్ష్మి, ఏపీఓ ఓబుళప్ప, సీరికల్చర్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్, నీటి పారుదల శాఖ ఏఈ విజయ కుమార్, ఇంజినీర్ అసిస్టెంట్ బొప్పరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి : సిపిఐ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :
మండలంలోని అర్హులైన నిరుపేద లందరికీ ప్రభుత్వం తక్షణమే ఇంటి స్థలా లు, పక్కా ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్య దర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. వీటికి వేలాది నిరుపేద కుటుంబాలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, పట్ట ణానికి వలస వచ్చిన నిరుపేదలు సరియైన ఆర్థిక ఉపాధి లేక, సొంత ఇల్లు లేక పలు అగచాట్లు పడుతున్నా రన్నారు. మండల కేంద్రంలోని నిరుపే దలకు మూడు సంవ త్సరాలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు పంపిణీ చేసిందని కొందరికి మాత్రమే అవి అందా యన్నారు. పట్టణానికి దూరంగా ఉండడం, వారికి కేటాయించిన స్థలాలు చూపకపోవ డంతో లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టలేని స్థితిలో ఉన్నారన్నారు. నిరుపే దలకు కేటాయించిన ప్రాంతంలో నేటికీ ఎటువంటి మౌలిక వసతులు కల్పించ కపోవడం, లబ్ధిదా రులకు వారికి కేటా యించిన స్థలాలు చూపకపోవడం, పక్కా ఇల్లు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బం దులు పడుతున్నా రన్నారు. అలాగే నేటికీ ఇంటి పట్టాలు పొందని అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు మంజూ రు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ మేరకు తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.





## అంబేద్కర్ విగ్రహానికి నివాళి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:
విజయవాడలో నేడు అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరణను స్వాగతిస్తూ గార్లదిన్నె మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు, ఎంపీడీవో విజయ భాస్కర్ ,పంచాయతీ సెక్రెటరీ రవిచంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ డి రవిరాజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కదిరప్ప, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప, ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముకుందాపురం నాగరాజు, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట్ల ఓబులేసు,మండల అధ్యక్షుడు కొప్పలకొండ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు,బూదేడు మల్లికార్జున, బూదేడు రామాంజనేయులు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని మహమ్మదాబాద్ గ్రామ శివారులో ఈనెల 11న జరిగిన రోడ్డు ప్రమాదంలో బావి చెరువు పల్లి గ్రామానికి చెందిన శివప్ప తండ్రి రామయ్య తీవ్రంగా గాయపడ్డాడు. జగిత్యాల నిమిత్తం బెంగళూరుకు తరలించగా అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి అన్న బత్తిని శంకర ఫిర్యాదు మేరకు ఏ. పుట్లవాండ్లపల్లి గ్రామా నికి చెందిన సిద్ధ బాబు పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



అనంతపురం, మేజర్ న్యూస్ : స్వర్గీయ నందమూరి తారక రామారావు 28 వర్ధంతి సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పళ్ళు పాలు బెడ్లు పంపిణీ చేశారు ముందుగానే ఆలోచన చేసి అందరికీ ఉపయోగపడేలా బడుగు బలహీన బీసీ మైనార్టీల కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించిన మహానుభావుడు నందమూరి తారకరామారావు రాజకీయాల్లోనే కాదు సేవగుణంతో కూడా నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన పార్టీ కూడా క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటూ ఎప్పుడు క్రమశిక్షణతో ఉండటమే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉద్దేశం అన్నారు .ఎప్పటికైనా రాష్ట్రం బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అయితే అన్ని విధాల రాష్ట్రం అభివృద్ధి చెందుతుందానారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉప్పర రామాంజనేయులు, బొల్లు శ్రీనివాసులు రెడ్డి, పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్డే శివ, మైనార్టీ అధ్యక్షుడు కొట్టం మాలిక్, బొమ్మ మోహన్, సుంకప్ప, నల్లబోతుల శ్రీనివాసులు, మూడో వార్డు సత్యమూర్తి యుగంధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవులు పొడిగింపు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీతో ముగిసిన సంక్రాంతి సెలవులను మరో మూడు రోజులు పొడిగించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభించి కావలసి ఉండగా, తల్లిదండ్రుల కోరిక మేరకు సెలవులను కమిషనర్ ఉత్తర్వులు పేర్కొనడం జరిగిందని, దీంతో ఈ నెల 21వ తేదీ వరకు మాత్రమే సెలవులు ఉంటాయని, 22వ తేదీన పునః పాఠశాలలు ప్రారంభం కావాలని తెలిపారు. కావున ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలు పై విషయాన్ని గమనించి విద్యార్థులకు సమాచారాన్ని అందించగలరని తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



బత్తలపల్లి మేజర్ న్యూస్: యుగ పురుషుడు తెదేపా వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని బత్తలపల్లి లో తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి నందు గల ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలను వేసి టెంకాయలు కొట్టి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి సేవలు ఎనలేని వని వారిని తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కొమ్మినేని వెంకటేష్, జొన్నలగడ్డ రంగా నాయుడు, చల్లా ఓబుల నాయుడు, ముల్లగూరు చిరంజీవి, వడ్డే గోగుల శ్రీనివాసులు, నలజాల తిరుపాల్, సుబ్బరాయుడు, అశోక్ చల్ల, రాఘవంపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## లేపాక్షిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

లేపాక్షి మేజర్ న్యూస్:- మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు గురువారం నాడు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ జోహార్ ఎన్టీఆర్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భముగా మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు ఎన్నో చిత్రాలలో తర తరాలు గుర్తిండి పోయేలా అనేక పాత్రలను వేసి భారతదేశ చరిత్రలో తనదైన ముద్రను వేశాడు. ప్రతి పేద వాడికి కడుపు నిండా అన్నం, ఉండడానికి ఇల్లు ఉండాలని దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి పార్టీని అధికారం తీసుకొచ్చి ప్రతి పేదవాడి ఆశయాన్ని నెరవేర్చిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ నందమూరి తారక రామారావు భారతదేశ చరిత్రలోనే తెలుగోడి ఘనతను చాటి చెప్పిన మహానుభావుడని కొనియాడాడు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండలం సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, మండల ప్రజలు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలకు రహదారి సౌకర్యం కల్పించాలని ఎంపీడీవోకు వినతి



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కంచనగారిపల్లి ప్రాథ మిక పాఠశాలకు రహ దారి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, వెంటనే ప్రాథమిక పాఠశాలకు రహదారి సౌకర్యం కల్పించాలని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మునెప్ప కు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ( ఆర్ సి పి ) నాయ కులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్య సాయి జిల్లా రాయ లసీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి మున్నా మాట్లాడుతూ కాంచన గారి పల్లి గ్రా మంలో 1998 నుంచి ప్రాథమిక పాఠశాల ఉందని అయితే ఆ పాఠశాలకు విద్యార్థు లు వెళ్లాలంటే దారి పొడవునా పెద్దపెద్ద బండరాళ్లు, కంప చెట్లు, పిచ్చిము క్కలతో పాఠశాలకు వెళ్లేందుకు అడ్డంగా మారాయని దాంతో విద్యార్థులు పాఠశా లకు వెళ్లేందుకు భయం భయంగా కాలం కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక విష పురుగులు కూడా పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు ప్రాణాల అర చేతిలో పెట్టుకుని పాఠశాలకు వెళ్తున్నా రని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఓ పక్క నాడు నేడు పథకం ద్వారా అన్ని పాఠశా లకు రూపురేఖలు మారుస్తున్నామని గొప్పలు చెప్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని ఆయన ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారుల స్పందించి కంచనగారి పల్లి పాఠశాలకు రహదారి సౌకర్యంతో పాటు, అపరిశుభ్రతను తొలగించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన ఎంపీడోఓ మునెప్ప రెండు మూడు రోజుల్లోపాఠశాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సంఘం నాయకులు శ్యామల, వెంకటరమణ, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి గురుప్రసాద్ రెడ్డి రాజీనామా



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణానికి చెందిన వైయస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి గురువారం వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేశారు. తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ అభిమానిగా వైసిపి పార్టీలో సేవలందించాను అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలో సుపరిపాలన వస్తుందని నమ్మి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పనిచేశామన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట పెట్రోల్,డీజిల్ విద్యుత్ చార్జీలు, తగ్గిస్తానని ఇచ్చిన హామీలను నేడు మాట తప్పి తుంగలో తొక్కారన్నారు. కేంద్రంతో ప్రత్యేక హోదాపై ప్రస్తావనే లేదన్నారు. తన పార్టీ విషయంలో ఎమ్మెల్యేలను ఇష్టం వచ్చినట్లుగా మారుస్తూ డబ్బు,కులానికి విలువతో టికెట్ ఇవ్వడం. ఇవన్నీ నచ్చక జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం వల్ల తన విలువైన సమయాన్ని కోల్పోయాను అన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి ఒత్తిడి వల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం లేదని అన్నారు. తదుపరి రాజకీయ జీవితం తన స్నేహితులు, బంధుమిత్రులతో కలిసి భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి




రాయదుర్గం టౌన్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బళ్లారి రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఇనాయాత్ బాషా, కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బుల్లారి జ్యోతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల వేంకటేషులు, కద్దిపుడీ మహబూబ్ బాషా, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ళ పురుషోత్తం, బీసీ సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, ఎస్సీ సెల్ మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ బండి భారతి, దనర్జున,నాయకుల తిప్పేస్వామి, గుద్దిటి లోకేష్,నాయకుల తిప్పేస్వామి, బుదురు తిప్పేస్వామి, వై వెంకటేషులు, వేణు, కరేన్న, పై రామంజి,పై అంజి, వెంకటస్వామి,మోపిరి అశోక్,దాసరి సత్తి, సిరిగేదొడ్డి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంలో పాల్గొన్న నాయకులు

నల్లచెరువు, మేజర్ న్యూస్: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కదిరి టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వ హించిన రక్తదాన శిబిరంలో యువ నాయకులు గుత్తాప్ర సాద్, ఇతర నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. వీరిని కందికుంట యశోదాదేవి అభినం దించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ను ముఖ్యమంత్రిగా, కందికుంట వెంకటప్రసాద్ ను ఎంఎల్ఏ గా చేసుకోవడమే లక్ష్య మన్నారు. విరివెంట సింగల్ విండో మాజీ అధ్యక్షుడు అంజినప్ప తదితరులన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు స్వచ్ఛందంగా తరలిన నాయకులు

బుక్క పట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రం నుండి గురువారం సాయంత్రం 4 గంటలకు విజయవాడ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు బస్సులో బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్వో కరుణాకర్ ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో జెండా ఊపి జాగ్రత్తలు తెలియజేస్తూ సాగనంపారు అనంతరం మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 206 అడుగుల అంబేద్కర్ గారి మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన మాటలను గుర్తు చేశారు రాష్ట్రానికే కాదు దేశానికే తలమానికం ఇది స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ చరిత్ర తిరగరాసేలా మరెందరుకు 100 సంవత్సరాల పాటు స్ఫూర్తినిస్తుంది 19 జరిగే విగ్రహావిష్కరణకు అందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని ముఖ్యమంత్రి పిలుపుమేరకు బుక్కపట్నం కేంద్రం నుండి తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ఇందిరాబాల పంచాయతీ కార్యదర్శులు చక్రవర్తి ,సురేష్, వీఆర్వో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

## వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తే సహించం..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని నిరసిస్తూ గురువారం నగరంలోని పాతఊరు విద్యుత్ కార్యాలయం ఎదుట ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలోఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆశయాలను తూట్లు పొడిచే పద్ధతుల్లో ఉచిత విద్యుత్ కి మంగళం పాడడానికి వ్యవసాయ మీటర్లకు పంప్ సెట్లు బిగించడానికి దొడ్డి దారుణ ప్రయత్నం చేస్తున్న దుర్మార్గమైన చర్య అని అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలలో సాయి మీటర్లు పంపు చెట్లు బిగించమని తెగేసి చెప్పాయన్నారు. అప్పులకు కక్కుర్తి పడి జగన్మోహన్ రెడ్డి విద్యుత్ సంస్కరణ రాష్ట్రంలో అమలు పరచడానికి శరవేగంగా ముందుకొస్తున్నాడని మండిపడ్డారు. వ్యవసాయ పంప్ సెట్లకు మీటర్లు బిగిస్తున్నారంటే రైతులకు ఉరితాళ్లు బిగించినట్లే అని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ చర్యని ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి వన్నారెడ్డి,ఉపాధ్యక్షులు పి రామకృష్ణ,రాప్తాడు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రాముడు, రైతు సంఘం నాయకులురమేష్, గోవింద్నాయక్,ఎర్రి పోతన్న, నాగభూషణ, రెడ్డప్ప, వెంకటేష్ నాయక్, అంజినప్పతదితరులు పాల్గొన్నారు.

## రెండు రూపాయల కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన వ్యక్తి ఎన్టీ రామారావు..

**-ఘనంగా 28వ వర్ధంతి**



**యాడికి, మేజర్ న్యూస్ :** రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినది ఎన్టీ రామారావు అని టిడిపి సీనియర్ టిడ నాయకుడు గోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రం నాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక మైన్ బజార్ లో ఉన్న ఎన్టీ రామారావు విగ్రహానికి గురువారం 28వ వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమరహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నందమూరి తారక ఎన్టీ రామారావు సుస్థిర పాలన అందించారని ఆస్తిలో స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలని పేద ప్రజలకు గూడు నీడ తోపాటు త్రాగునీటి సమస్య లేకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజగోపాల్ నాయుడు, అలియాస్ రాజప్ప, మాజీ ఎంపీపీ రంగయ్య, చిట్టి బాబు నాయుడు, తాంత్ర విక్రమ్, బొట్టు శేఖరు, మధురాజు, శేఖర్ నాయుడు, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జ్ కలవకుండా చంద పెయింటర్ విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘాల బలోపేతానికి కృషి చేస్తా

**-సత్యసాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జెపికే రాము**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జే పీ కే. రాము తెలిపారు. పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య పాత సత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు కలవల రాంకుమార్, జిల్లా అధ్యక్షులు జె పి కే రాము, కార్యదర్శి రవీంద్రుడు, కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు దొంతి మహేష్ తదితరులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జె పీకే రాము మాట్లాడుతూ త్వరలో సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పేద ఆర్యవైశ్యుల ఆర్థిక పురోభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలతో పాటు, విద్య, వైద్య తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ధర్మవరానికి చెందిన కలవల మురళీధర్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా, జాయింట్ కార్యదర్శిలుగా ఓ వి ప్రసాద్, కాకుమాని శ్రీహరి, ఈసీ మెంబర్లుగా మోకా గోపి, కాకుమాని విద్యాసాగర్, చిలుముకూరి రాము, గ్రందే శ్రీనివాసులు, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా కలవల నాగ తేజ, జిల్లా వాసవి మాలాధారణ కమిటీ అధ్యక్షులుగా గోపాల్ చంద్రకాంత్ తదితరులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

## తాడంగిపల్లి పంచాయతీలో 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం తాడంగిపల్లి పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరిగింది. గురువారం మన పంచాయతీలో ఈ కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడానికి ప్రభుత్వ అధికారులు వారి యొక్క శాఖలలో అర్హతలు మరియు వారి యొక్క లబ్ధిదారులకు వాటి ద్వారా లబ్ధి పొందాలని సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తాడంగిపల్లి పంచాయతీ సర్పంచ్ మహాలక్ష్మి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, రొద్దం మండల బిజెపి అధ్యక్షుడు నీరుగంటి వేణుగోపాల్, ఎన్ఆర్ఇజిఎస్, ఎపిఓ రషీద్ ఖాన్, హెల్త్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ సిఎడిటి, పంచాయతీ సెక్రటరీ ముత్యాల నాయుడు శాఖల మండల అధికారులు, బిజెపి నాయకులు ఆదినారాయణ, మహాదేవ, ప్రకాష్, సురేష్ మరియు తాడంగపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి అభిమాని ఖాజామయ్యను పరామర్శించిన టిడిపి నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణ కేంద్రంలోని నాల్గవ వార్డుకు చెందినటువంటి నందమూరి బాలకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ అభిమాని ఖాజామయ్య చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటికి వెళ్లి పరామర్శించారు. పరామర్శకు వెళ్లిన వారిలో మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వత్ రెడ్డి, పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శి అజంతుల్లా, పార్లమెంట్ కార్యదర్శి బీరే వేణుగోపాల్,మాజీ ఉపసర్పంచ్ సుబ్బరాయుడు, దేవరకొండ ఉమా శంకర్, ఉమర్ ఖాన్, బొబ్బిలి రామ్మోహన్, సోమశేఖర్, వెంకటేష్, మునిస్వామి, కురువ సోమశేఖర్, కుమార,లక్ష్మీనరసు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బికె ఆధ్వర్యంలో 50వాల్మీకి కుటుంబాలు టిడిపిలో చేరిక



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అభివృద్ధి ప్రదాత, నిరంతర శ్రామికుడు అక్రర్షితులై బికె పార్థసారథి ఒక మంచి నికార్సయిన పరిపాలన కుల మత ప్రాంత వర్గ బేధాలు లేకుండా అందరిని కలుపుగోలుగా అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకు చేరేవిధంగా పరిపాలనాదక్షతకు అకర్షితులై పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం కోట కమ్మవారిపల్లికి చెందిన 50వాల్మీకి కుటుంబాలు వైస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ అభ్యర్థి బికె.పార్థసారథి నాయకత్వములో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమములో టీడీపీలో చేరినవారు కమ్మవారిపల్లి బోయ గురొళ్ల శ్రీనివాసులు, బోయ మునింద్ర, బోయ బీముడు, బోయ నాగరాజు, బోయ ప్రసాదు, బోయ పోట్లెప్పగారి రంగనాథం, బోయ మునిమడుగు, బోయ ఆంజనేయులు, బోయ వెంకటగారిపల్లి నరిసింహులు, బోయ పోట్లెప్పగారి శ్రీనివాసులు, బోయ లక్ష్మీనారాయణ, బోయ పోట్లెప్పగారి బోయ నరసింహులు, బోయ అంగజాల గంగమ్మ, అంగజాల గురొళ్ల లక్ష్మి నరసు, బోయ గురొళ్ల గంగరత్న, బోయ అలివేలమ్మ, బోయ పోట్లెప్పగారి చెంద్రాయప్ప, బోయ మునిమడుగు నారాయణ, బోయ రాము, బోయ రమేష్, బోయ పోట్లెప్పగారి వెంకటే బోయ నాగభూషణ్, కురుబ రమణ, నగేష్ కేయూ గంగాధర తదితరులు తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనవర్గాల వర్గాల పార్టీ బీసీల అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీలోనే సాధ్యం పార్థసారథి నాయకత్వములో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం శక్తి వంచనలేదుకుండా పనిచేస్తామని టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపిస్తామన్నారు ఈ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షులు బోయ కురుమాల జయరాం, రాష్ట్ర వాల్మీకి సాధికారిక డైరెక్టర్ బెల్లలా చెరువు చంద్ర, మండల అధికార ప్రతినిధి బోయ శ్రీనివాసులు, నీలకంఠ రెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్ పసుపులేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి రామరాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** అలనాటి తెలుగు కీర్తి ప్రతిష్టలను దేశ నలుమూలలకు చాటి దేశంలోనే ఒక ఆదర్శవంతంగా తెలుగు రాష్ట్రాన్ని పాలించి గద్దపై తెలుగువాడి సత్తాను చాటిన ఏకైక మహనీయుడు ఆనాటి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, మండల కన్వీనర్ హనుమంత రెడ్డి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్దకు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనాడు తెలుగు రాష్ట్రాలలో ప్రతి బీదవాడి ఆశలను అవసరాలను తీర్చి వారి జీవితాలలో వెలుగులు నింపాలన్న మహోన్నతమైన ఉద్దేశంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే అధికారాన్ని చేపట్టి తెలుగు రాష్ట్ర అభ్యున్నతికి తోడ్పడి దేశంలోనే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రాన్ని తీర్చిదిద్ది ఢిల్లీ గద్దపై తెలుగు వాడి సత్తాను చాటిన ఏకైక మహనీయుడు నందమూరి తారక రామారావు అని అలాంటి మహోన్నతమైన వ్యక్తి ఏర్పాటుచేసిన పార్టీలో పని చేయడం పూర్వజన్మ సుకృతం అని ఈ సందర్భంగా కొనియాడారు. కావున అలాంటి రామరాజ్యాన్ని తిరిగి సాధించి ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కంకణ బద్ధులై పనిచేయాలని సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున, ఎంపీటీసీ మురిడి గంగాధర, మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, మాకాశి వెంకటేశు, శ్రీరాములు, వన్నూరు స్వామి, అంజినప్ప, కేశప్ప, నీలప్ప, సురేష్, దేవా, మోహన్, వెంకటేశు, విజయ్, శివ, సిద్ధ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన చెన్నకేశవరెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం జి కొట్టాల గ్రామానికి చెందిన తిరుపాల్ బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రమాదానికి గురై మరణించిన సంగతి అందరికీ తెలిసినదే. విషయం తెలుసుకున్న ప్రజానాయకుడు చెన్నకేశవరెడ్డి గురువారం తిరూపాల్ పార్థివదేహానికి నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చుక్కల సూరి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద పేట గ్రామంలో కరెంట్ ఆఫీస్ వద్ద నూతనంగా నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో గురువారం వైసీపీ మండల కన్వీనర్ బొమ్మ రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, జెసి నారాయణరెడ్డి, పండు శ్రీరాములు, కోట చౌదరి రాజు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రవీంద్ర, ఏడీఏ పద్మజ, ఏవో శుభకర్ తెలిపారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరాల శాఖ సంస్థ జిల్లా మేనేజర్ రవీంద్ర , ఏడిఏ పద్మజ, ఏవో శుభకర్ తో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో ఉన్న ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కందులను కొనుగోలు చేస్తుందని చెప్పారు. కందులు క్వింటా రూ 9.314 ప్రకారం కొనుగోలు చేసి ఆరు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలో మొత్తాన్ని జమ చేస్తామని తెలిపారు.అధికారులు రైతులతో మాట్లాడుతూ కేవలం తూకాలలో 50 కేజీల 600 గ్రాములు మాత్రమే తీసుకుంటున్నట్లు, ఎలాంటి రిబేటు చెల్లించనవసరం లేదని చెప్పారు. తేమ 12 శాతం ఉండాలని, కందులు పుల్లలు, నాసిరకం తో కూడి ఉండకూడదని అలాంటి వాటిని జల్లెడ వేసి కొనుగోలు చేస్తామన్నారు. వివరాలు సక్రమంగా ఉన్న బ్యాంకు ఖాతా పుస్తకాలను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు ఏవో మధుకర్, ఉరవకొండ పిఏసిఎస్ సీఈవో గౌస్, జూనియర్ సహాయకులు దినేష్, ఆర్ బి కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.